Regd No. N. 45
M. 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు ౧౩ షిల్లింగులు
ఆరుమాసములకు ౮ ,,

మరా:— ఆరుమాసముల తక్కువ కాలపు చందాకు పత్రిక పంపబడదు.

గోలకొండపత్రిక

103277

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౧ | హైదరాబాదు-దక్కన్ ౧౬ అజూర్ ౧౩౪౪ ఫ. శా.శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర ఆశ్వీయుజ బ.౧౦ గురువారము | సంచిక ౯౬

నిర్బంధప్రయోగము

ఆంధ్ర మహాసభ కార్యనిర్వాహకవర్గ సమావేశము

చిత్తు తీర్మానముల సిద్ధపరచుటకు, మహాసభా ప్రయత్నములందు సహాయపడుటకు ఉపసంఘముల నియామకము

వి [illegible] సభా సభ్యుల ఎన్నికల తేదీల నిర్ణయము

("గోలకొండ" విలేఖరి)

హైదరాబాదు అజూరు ౧౪

నేడు సాయంత్రము ౫ గంటలకు పీల్ఖానాలోని "శ్రీ సదనము"నందు ఆంధ్ర మహాసభాధ్యక్షులగు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారి అధిపత్యమున ఆంధ్రమహాసభ కార్యకారిణీ సభ సమావేశమైనది.

సమావేశమునందు శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావు, అక్కినేపల్లి జానకిరామారావు, మురహరము ప్రతాపరెడ్డిగారలు తప్ప తక్కిన సభ్యులందరును పాల్గొనిరి.

కార్యకారిణీసభ కార్యదర్శులగు శ్రీ రామచంద్రరావుగారు గత కార్యకారిణీ సమావేశము చర్యలను, గతవేళ లెఖలను చదివి వినిపించినపిమ్మట, నిజామాబాదునందు సమావేశమగు ఆంధ్రమహాసభలో ప్రవేశపెట్టబడెడి తీర్మానములనుగూర్చి ఆలోచించుటకును, అవసర తీర్మానములను సిద్ధముచేయుటకును ఒక ఉపసంఘమును యేర్పరచుటకు అంగీకరించబడెను. ఈ ఉపసంఘమునకు శ్రీ మాడపాటి హనుమంతరావు, మందుముల నరసింగరావు,రావి నారాయణరెడ్డిగారలు సభ్యులుగా యెన్నుకొనబడిరి.

తరువాత ఆరవమహాసభా సమావేశ ప్రయత్నములను గూర్చిన విషయము చర్చకు వచ్చెను. సభ్యులీవిషయమునుగూర్చి విరివరముగా చర్చించినపిమ్మట ఆహ్వాన సంఘము వారికి మహాసభా ప్రయత్నములందు అవసర సహాయమును గావించుటకై ఉపసంఘము నేర్పాటుచేయుటకును, ఉపసంఘమునందు శ్రీకొండా వెంకటరంగారెడ్డి, మందుముల రామచంద్రరావు, రావి నారాయణరెడ్డి, బూర్గుల రామకృష్ణారావుగారలు సభ్యులుగా యెన్నుకొనబడుటకును తీర్మానింపబడెను.

స్థాయిసంఘ సమావేశము

రాబోవు స్థాయిసంఘ సమావేశము నిజామాబాదునందు ౨౪వ తేదీనాడు సమావేశపరుపవలయునని సభ్యులందరును నిశ్చయపరచి ఈ సమావేశమునందు లెక్కలను పరిశీలించుట, స్థాయిసంఘ కార్యనివేదికను సిద్ధపరచుట మహాసభలో ప్రవేశపెట్టబడు తీర్మానములను గూర్చి ఆలోచించుట మొదలగు విషయములు చర్చనీయాంశములుగా నుండవలయునని తీర్మానింపబడెను. లెఖలను పరిశీలించుటకు శ్రీ పెద్దిరసయ్య కొమ్మ[illegible] గారలు సంప్రతులుగా యె[illegible] స్థాయిసంఘ సమావేశము[illegible] దరును పాల్గొనవలయునని [illegible]

తరువాత వివిధ నిజామా[illegible] ని తాలూకా లన్నిటియందును [illegible] ధము గావించు టత్యవసరము[illegible] సంఘనాయకులతో సంప్రతించి, [illegible] సంఘముల ప్రచారకులను నిజా[illegible] ప్రచారమునందు సహాయము [illegible] పంపునట్టి యేర్పాటు గావించ[illegible] ర్మానింపబడెను.

మహాసభ విషయ నిర్ణ[illegible] పత్రమున యెన్నికొనబడెడి సభ్యు[illegible] లు, ౨౦ అంత తేదిలోగా [illegible] వారు తమ ప్రతినిధుల పేర్ల[illegible] సభా స్థాయి సంఘము వారికి పం[illegible] సంఘములను కోరుటకు తీర్మాని[illegible]

అధ్యక్షుల కృతజ్ఞత [illegible] తీసభ సమాప్తమయ్యెను.

భువనగిరిలో క్రైస్తవమతప్రచా[illegible]

హరిజనుల దేవాలయముపైనెక్కి ఉపన్యసిం[illegible]

రక్షకభటులు క్రైస్తవులకు సహాయపడుట.

సవర్ణహిందువులను హరిజ[illegible] హెచ్చరించుట.

భువనగిరి హిందువులలో సంచలనము

("గోలకొండ"విలేఖరి)

భువనగిరి అజూరు ౧౩

దేవాలయపు ప్రహరి శిథిలమై పోగా పునర్నిర్మాణమున కనుమతించకుండుట,

పురాతన దేవాలయమును సభ్రపరచుకొనుటకు, దీపములు వెలిగించుకొనుటకు అనుమతి కావలయుననుట,

ఇప్పుడు, హరిజనులవాడకు వెడలిన అరెస్టుచేసెదమని సవర్ణ హిందువుల కాజ్ఞనొసగుట,

స్థానిక సవర్ణహిందువులలోను, హరిజనులలోను అధికమగు సంచలనము కలుగుచున్నది.

సుమారు రెండు వారములనుండి [illegible] క్రైస్తవ మతప్రచారకులు హరిజను[illegible] మతమునందు పరివర్తన గావించుట[illegible] చేయుచు, ఒ పుస్తకములను [illegible] పంచుచున్నారు. హరిజనవాడలో [illegible] ప్రాగవాగీకరులను పాడుట, ఉప[illegible] [illegible] జరుపుచున్నారు.

నిన్నరాత్రి హరిజనవాడలో క్రైస్తవులు [illegible] ములను పాడుచు, మారెమ్మ గుడిపైకెక్కి ఉప[illegible] న్యసించ మొదలిడగా, హరిజనులు [illegible] యమునెక్కి అగౌరవపరచ రాదని [illegible] మాలుకొనిరి కాని క్రైస్తవులు వినిపించుకొనక [illegible] తమ ఉపన్యాసముల యధాప్రకారము [illegible]

పోలీసుజోక్యము

ఈ సమయమున స్థానిక సవ[illegible] ప్రముఖులగు బంకారు సీతయ్య, డి [illegible] ర్యాలన ల్లాఖయ్యగారలువచ్చి [illegible]

పౌరస్వాతంత్ర్యములుగలవనుట హాస్యాస్పదము

భారత ప్రభుత్వమువారి నిర్బంధ విధాన నిరసనము

వైస్రాయిగారి ప్రత్యేకాధికారములు శాసనమందు గొప్ప అడ్డంకులు

లండన్ ౧౩ అక్టోబరు

లార్డు లిస్టోవల్ అధ్యక్షతక్రింద ట్రాన్స్పోర్టుహాలునందు భారతీయ పౌరస్వాతంత్ర్యమహాసభ సమావేశమైనది

ప్రొఫెసర్ హరల్డులాస్కి ప్రజాసత్తాక పాలనమందలి పౌరస్వాతంత్ర్యములను భారతదేశముతో పోల్చుచు "పౌరస్వాతంత్ర్యములుగలవని వచించుట హాస్యాస్పదము"ని అభిప్రాయమొసగిరి.

[illegible] శాశ్వతపెరుగని సంస్థగా [illegible] టోరీపత్రికలు, [illegible] తీవ్రముగా నిర [illegible]

[illegible] భవమునందు సమరము, [illegible] ములన్నంతకాలము భా[illegible] స్వాతంత్ర్యము గల[illegible]. భారతీయులు భార[illegible] పరిష్కారభార[illegible], బ్రిటిషు పరిపాల[illegible] స్వాతంత్ర్యమునకు అన్యాయ[illegible]

[illegible] ఉపన్యసింప ప్రారంభిం[illegible] నిరోధించెను. [illegible] క్రైస్తవుల ప్రబోధ[illegible] భజనచేసికొందుము, [illegible] ధించకుడు" అని రక్షక[illegible] జమేదారును, [illegible] తీసికొనివచ్చెను [illegible] డనే ఆంజయ్యగారిని [illegible] "ఖబర్దారు, హుష్కడి, [illegible] బాంగా" అని [illegible] ప్రచారమున కొటం మాదిగిండ్లకువచ్చితివా?

[illegible]

నూతనశాసనమునందు రాజప్రతినిధి గారి ప్రత్యేకాధికారములు గొప్ప అడ్డంకులు భారతదేశము అభివృద్ధి ప్రతిపత్తి సత్యమునుభవించుటకులు వెస్టుమిన్స్టర్లో యీ నూతనశాసనము నిర్మింపబడిన బాగుండెడిది.

— లార్డ్ ఆఫ్ లిస్టోవెల్

క్రమముగా "బాధ్యతలేనిపన్ను విధాయకము"
—Taxation without Responsibility—
అను సామెత సార్థకమగుచున్నది

ఇటీవల బోర్న్‌మౌతునందు సమావేశమైన లేబరుపక్ష మహాసభయందు భారతదేశముగురించి ఆలోచింపకుండుట విచారకరమని కార్మికపక్ష కార్యదర్శియగు జె యస్ మిడిల్టను గారు తమనిపాదము విశదపరచిరి. బ్రిటిషుప్రజలకు భారతదేశపు నిజపరిస్థితులు విశదీకరించుటకు భారతీయప్రజానుకూల అభిప్రాయములు ప్రచారమొనరించు టత్యవసరమని తెలియపరచిరి

పండిత జవహర్లాలు రవీంద్రనాథఠాకూరు పండిత మాలవ్యా, సర్ చార్లెస్ ఆండ్రూస్, శ్రీమతి సరోజినినాయుడు మొదలిన వారి కృష్ణమానలి, హారేపోలిటు, టాంబిలియంస్, ఫెన్నర్ బ్రాక్వే, యం యశ్ రాడు,వని బెకర్ ప్రముఖుల సందేశములు గౌరవపురస్సరముగా గ్రహింపబడెను

సందేశములు

"ఇంగ్లీషుప్రజలు ఆచారానుసారము తమవరకు స్వాతంత్ర్యమును గౌరవించుచున్నను తమఖ్యాతికసంతృప్తిని శమింపజేయుటకు మరొకట్టిలోపములు లేకున్నను యితరుల స్వాతంత్ర్యము అపహరింపజేయుచున్నారు"

—రవీంద్రుడు

"అనేకరాష్ట్రములలో కాంగ్రెసు మంత్రివర్గములున్నను కేంద్రప్రభుత్వాక్రమణమువలన వీరు అధికారహీనులు.

— జవాహర్లాల్

మనఖండమందలిస్వాతంత్ర్యాపహరణమునుగూర్చి మనము నిరసింపదలచిన మనమువలంబించుసూత్రము వచించువానికి సరియగునా సరి విచారించుకొనవలయును

— సర్ చార్ల్సు ఆండ్రూస్

బెంగాలునందింకను నిర్బంధవిధానమవలంబింపబడుచుండుట శోచకరము. కొలదికన్న నెక్కువప్రజలు, దీనియందు స్త్రీలును కలరు. వివిధ నిర్బంధములకు గురియగుచున్నారు.

మహాసభయందు యన్ యం జోషి, కృష్ణమీనన్,లెస్టరు, హచ్చిన్సన్, మల్కరాజ్ ఆనంద్, కె ఖాన్, సిల్వర్మన్ గారలుపన్యసించిరి.

తుల్జాపూర్కరు గారు నిజామాబాదునందుంచబడుట

ప్రభుత్వమువారి నిర్బంధ విధానము

("గోలకొండ" విలేఖరి)

నిజామాబాదు, అజూరు ౧౪

పైతన్ తాలూకా విద్యార్థి సంఘాధ్యక్షులగు శ్రీ విశ్వనాధరావు తుల్జాపూర్కరుగారిని పోలీసువారు హైద్రాబాదు నుండి మాకిల్లాకు తీసికొనివచ్చిరి

ఇకనుండి తుల్జాపూర్కరు గారు నిజామాబాదును విడరాదనియు, వీరికి ప్రభుత్వమువారు నెలకు రూ. ౪౦ జీతన మిత్తురనియు తెలియుచున్నది

సుమారు ౩ నెల కిందటవరకు పూర్వము తుల్జాపూర్కరుగారిని పైతనునందే యుండునటుల ప్రభుత్వమువారు నిర్బంధపరచిరి తదుపరి ప్రభుత్వాజ్ఞను బయసీసారు, పూనానగరి అటనుండి మహారాష్ట్ర మహాసభయొక్క ప్రథమ సమావేశమునందు పాల్గొన పస్తావచ్చిరి ఆసందర్భమున పోలీసువారు తుల్జాపూర్కరుగారిని నిర్బంధించి పూనా పంపివేసిరి తిరిగి కొంత కాలములోనే వీరు హైద్రాబాదు కేతెంచిరి

నవాధిపత్యమహాసభయందు జపాను పాల్గొనకుండుట

నిరాకరణ కారణములు

టోక్యో ౧౩ అక్టోబరు

"బ్రస్సెల్సునందు జరుగు నవాధిపత్యముల మహాసభయందు జపాను పాల్గొననటుల తెలియుచున్నది (౧) జపాను తనసంరక్షణకై చీనాపై దాడి సలిపినది (౨) నవాధిపత్యమహాసభ అయా అధిపత్యముల కోరికలపైగాక నానాజాతిసమితి తీర్మానానుసారము జరుగుచుండుట (౩) జపాను ప్రభుత్వమువారు పూర్వమునుండి చీనా జపానుమధ్య మూడవవారి హస్తాక్షేపము నిరాకరించుటయేగాక న్యాయము వీరియుభయుల సంప్రతింపులవలన జరుగుటసంభవమని నిశ్చయించుటవలనను (౪) మహాసభ సమావేశమువలనపరము. జపాను ౭ జాబై నుండియే బ్రిటను, ఇతర అధిపత్యములతో ముత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నది దీనికి ప్రతికూలముగా నానాజాతిసమితి, బ్రిటను, అమెరికావారు దూరప్రాచ్యమునందు యీ మహాసభవలన లాభముగడించుటకు ప్రయత్నించుచుండుటవలన పాల్గొనజాలదని "అసాహీ" పత్రిక వ్రాయుచున్నది

తీర్మానము

సాయంకాల సమావేశమునందు యన్ యం జోషిగారు వర్తకసంఘముల స్థాపనయందు పాల్గొనుచున్న కార్మికులపై ప్రయోగింపబడుచున్న సాద్దారిటావిరా అన్యాయముపై నిరసనము తెలిపిచ్చిరి

ప్రజాసత్తాపూర్వకములకు ప్రతికూలముగా భారతప్రభుత్వమువారు అవలంబించుచున్న నిర్బంధవిధానమును, పరిపాలనాజ్ఞలను యీ మహాసభవారు నిరసించుచు బెంగాలు, పంజాబు సంస్థ ప్రాచీనపద్ధతుల సంరక్షణకవలంబించుచున్న మార్గముపై ధ్యానమొసగుచున్నది"

జపాను వస్తువుల బహిష్కారణము

ప్రపంచకార్మికులందరంగీకరించుట

లండన్ ౧౪ అక్టోబరు

జపాను వస్తుబహిష్కారణమునుగురించి ట్రేడుయూనియన్ కాంగ్రెసువారు ప్రకటించిన అభిలాషను ప్రపంచమందలి కార్మికులందరామోదించిరి అమెరికా సంయుక్తరాష్ట్రము, కనడా న్యూజిలాండు, ఆస్ట్రేలియా, ఇండియా మెక్సికో, హాలెండు, ఫ్రాన్సు, స్విట్జర్లండు ఉత్తర యూరపుదేశములకు చెకోస్లావాక్యా, ఆస్ట్రియా, ఐర్లండు కార్మికులనుండి వచ్చినలేఖలవలన వారిందుకు సిద్ధమున్నటుల, అంతముకరకు బహిష్కారోద్యమము సాగించవలయునని కోరుచున్నటుల తెలియుచున్నది

జపానువారిపై బాంబులవర్షము

షాంఘాయి ౧౩ అక్టోబరు

చీనా విమానములు నేడురాత్రి ౨ మారులు షాంఘాయిపైతిరిగెను. బాంబులవిసిరెను జపానుయుద్ధనావలు, ప్యాక్టరీలు బాంబుల, మెషిన్ గన్నుల గుండువర్షముపైకి కురిపించెను సమరారంభమునుండియు ఘోరసమయమున జపానునావలపై అవోమోపైబాంబులు వేయబడుటవలన నానాజాతి ప్రదేశమువైబడి ఘోరమైనదృశ్యము కలిగినది రాయిటరుకార్యాలయమందలి కిటకీక సమీపమున ౩ గుండ్లు పడినవి

ప్యాలస్టైన్ భీభత్సవము

గ్రామములు సర్వనాశనమగుట

జరూసలెం ౧౩ అక్టోబరు

ప్యాలస్టైనీయం దప్పటప్పుట మట్టడులు జరుగుచున్నవి ఈ చిచ్చును వృద్ధిగాకుండ నాపి చేయుటకు ప్రభుత్వము ప్రయత్నించుచున్నది శాసనోల్లంఘన మొనర్చువారి విషయమై తీవ్రమగుచర్యలు గైకొనుటకు నిశ్చయించినటుల విశదపరచెను ౧౫ అక్టోబరు నాడు రైలుపట్టాలనుండి తొలగింపబడినందులకు బ్రిటిషువారు [illegible] ర ము గాసుము ల ఫట్టిపడుటలు మొదట్లి అర్ధగంట ఆక్రమించుకొను [illegible] ఆగ్రామ సందర్భ మును యుండ్లను నేలమట్టి [illegible] ఆహారవస్తువులుమాత్రమే తెచ్చుకొనుటకు అరగంటలలో అగంటలమాత్రము లకు ఇవ్వబడుటచే ప్రజలు నిర్బంధింప బడియున్నారు [illegible] నగరమునందు అరబులుగలరు మహమ్మదీయుల మతప్రదేశ సంరక్షణ విచార [illegible] కసంఘము నియమింప బడినది

సారస్వత గుచ్ఛము

రైతుబిడ్డ

[illegible] రాయ చౌదరి

రైతు గడచేయు నిక్క మెన్నటిది గాదు
[illegible] నెన్నటిది గాదు
పైరు యున్నది నిన్న మొన్నటిది గాదు
పైరుకని యుసు [illegible] మొన్నటిది గాదు

రైతు రాజ్యంబు అనాదిరాయి యంద్రు
నాలు గాత్రపుపరలను వాటుడేతండె
ప్రకృతిలో మాయుచిన్నెల బరకకోముల
గిద్ది పులకించి సుదమంచు దివ్యుడతండె.

పాతరతరాల నేడును ప్రకృతి మాత
కౌతడెటువంటి ఓడ్డడో [illegible] జేని
నీతిమాలిన లోక మిపూతచరిత
నేడితంచేము వినము నీ [illegible] గలవు.

పండి యక్కల పంచిన పచ్చజొన్న
పైరుగమలను బంగారు పాలుబోసి
వెండిపూవుల గోగులా యుంచనిల్చి
ప్రకృతి చిత్రించి సంతొ షపడు నతండు

కవివెందోలంచు తెన పైజ పైరి పక్షి
మెల్లగా నల్లకొన్న యా బుల్లిపదము
అల్లనల్లన పల్లెరాగాల పన్ని
బాడు మందును దియ్యని బాటములను.

మండుటెండల నడురోజు కొండపడిని
పెదనుగోట్టుచు వడిగాలి పెనుకహోనుచు
చెమటముత్యాలు యురముపై చెంగలించి
నాటకంబాడ నలిగాడు పాటంబాడు.

కొనగల చేతులకు తొలికారు బోయి
వాన సోనల విలువల్ల తానమాడి
కోసలను గుంటిలతీయుల పూనిదాగ
తీపెలు లక్షింప సంబరమూను నతడు,

అటలిని దోసిటంబట అంబ్బుతమాట్టు
చెలికసాలట్టు చిరుతేనెవరగిలట్టు
మధురతర భ్రాంతి నాహ్యాయి మాంసు గరు
అనుభవించెడు గాన విహంగమితడు

కళ్లమున మల్లెయాకుల కంచమందు
వద్దిదెచ్చిన సంకటి ముద్దనిది
నగవు దృష్టియు దొలుకాడ సల్వరంటు
ఊరుగాయల చవులూర వారగించు

రాజు లెల్లున్న రాజ్యాంగ రథము రెట్టి
పోటుబెట్టిన స్వార్థపు భావములను
రణ మహాజ్వాల లెల్లెడ రవులుకొన్న
గాడి విడువని యోగిపుంగవుడు రైతు.

తెరపి యినుమంతలేకంత దినములెల్ల
చెమ్మటోడ్చియు ఫలితమ్ము చేతికంద
కలమటించుచు నాకవిక ల్లాడు
రైతుకంటెను నికృష్ట జాతియేది

ఏమిడు పంచ్రాలకివ్వల మేడలందు
వినిమిబంగారు మంచాల ముసిలిమిసికి
ఆరుగానని సుఖ సంకటాల నేను
రాజలెక్కడ యీపేద రైతులేడ

వస్తులుండిరో! లేకున్న పుస్తెలమ్మి
విత్తనపు ధాన్యమమ్మి వేవెతల జెందొ

వ్రతజీవుడు

కె. వి. ఎం. [illegible]

క్రాంతి మేఖలంబు [illegible] కొత్త వెలుగు
దిశల వెలిగించి త్వరితలో వచ్చె [illegible]

లలిత లాల రసాల సాలంబు మీద
నవ్యమోహన శుకుల గానంబు సేయు
కోకిలనమరి చెప్పడో చూల్పుపైచె

వర్ణనాతీత సుందర వర్ణములతో
గగనపటమున చిత్రాలు కనులమీరి
ఇంతులోని యపుడేపో యింద్రధనువు

దివ్య సౌరభమును సర్వదిశల నింపి
మధుపుగ్రోలగ సుత్సాహమునను జేసి
భంబరకమాదు యాశల భంగపరచి
కటకటా పుష్పరాజము కలసె భువిని.

ధూమ్రపానము

తిరుమల శేషాచార్యులగారు

స్త్రీసభలో వర్తమనై
పాకోత్తప్రముఖులనను భాగ్యంబై భూ
లోకానంత జనుల సౌ
ఖ్యాకరమై వెలయు నీపొగాకు నుతింతున్

తొలి యశ్వనీదేవతలు దీని బాడకన్న
దివ్యౌషధంబుల తెరవుజనదు
మును సురాసుర లిది గనిపెట్టియుండిన
సుధకయి మథియింప జొరరు వార్ధి
అంజనేయుం డిది యలనాడు యెరిగిన
సంజీవికై పట్టి శ్రమము పడదు
హాలాహలం దీనిమాహాత్మ్యమే యెరిగిన
త్రిపురాసురుల జంప దిగులుపడదు
ఔషధంబులలోన దివ్యౌషధంబు
జరను మృత్యువు బోద్రోలజాలు మందు
భయద భూత పిశాచాది పాలి మంత్ర
మరయ ధూమ్రపాన ప్రభావంబు గనుము.

("ఆంధ్ర కేసరి" నుండి)

అప్పుడేజనియు రాజభోగాలకొరకు
పన్ను లేటేట నర్పింతుమన్న మేము.

కాని మాప్రవృత్తికద్ది సౌకర్య మేటి
యవసరంబున్నదని యెుక యవసరమున
నేని దలంచెదు వాడేమి గానరాదు
ప్రభులయందున దత్తుల్య సభలయందు

మండుటెండలు వడగాలి మమ్మ నేప
మాడి పొగలాడు మాకొక్క-నాడు గూడు
నిలవటంబును విశ్రాంతి తలవటంబు
కడుపు చల్లగ గూడంచు కలవచెప్పడు.

చెదుట యాపాన మాలోని జీవశక్తి
కొప్పదంబైన నెత్తుదు అంతరించె
దినదినమ్మాక వెల్లపై లేచెల్టు
అనుభవింతుడు దాని నానసలు దొరలు.

స్త్రీలకర్తవ్యము

ఆర్థికస్వాతంత్ర్యమును సార ద్రోలుటకు సరియగుపద్ధతు లాలోచించవలయును.

శ్రీమతి యిల్లిందల సరస్వతీదేవి.

> సోదరీమణులు తమ సహజ స్వభావ ధీరత్వము, సీరత్వము, సౌజన్యము, మొదలగు గుణములను ప్రపంచమునకు విదితపరచుటముఖ్యము. వివిధ ఎల్లాంచి సంసారమును ఆనంద దాయకముగా మార్చుట పరమధర్మము. వీరుతమను అలంకారయంత్రములుగా భావించవలదు. స్త్రీ శక్తి అవతారము. పట్టుదలతో పనిచేసిన లోకము లన్ని తారుమారు చేయగల అణువులు ఆమెశరీరమునందు గలవు. నేడు నిద్రావస్థలో వున్న యీ అణువులను మేల్కొలుపుట సోదరీమణుల కర్తవ్యము.

నేడు స్త్రీలందరు "అబలలముకాము సబలలము" అని హోరు సలుపుచున్నారు స్వాతంత్ర్యము కొరకు తమ్ముతమలాడినట్లు చేయుచున్నారు. అన్నిటిలో హక్కు-న్న దని ముందంజ వేయుచున్నారు. బిల్లులను శాసనసభలలో ప్రవేశపెట్టుచున్నారు కొన్ని సవరించుచున్నారు. మొత్తమునకు ధీరత్వము, వీరత్వము, సౌజన్యము మొదలగు గుణములను వశము చేసుకొనవలెనని ప్రయత్నములు సలుపుచున్నారు.

కాని నేను స్త్రీలు తమ తెలివితేటలన్ని ప్రయోగించవలసిన ముఖ్యమగు అవశ్యకత వచ్చినది. దేశములో ఎక్కడచూచినను ఆర్థికమాంద్యము మిక్కుటముగా యున్నది [illegible] తెమ్పుచున్నది [illegible] సమస్యయొకటి అనివార్యమైనది. అక్షయము కాని ఆస్తి పెద్దలయిచ్చి, యిక్కడ యువకులు నేడు చెప్పరాని దుస్థితిలో నున్నారు. గానివారికి నేటియువతియువ [illegible] పాశ్చాత్య నవీన నాగరికతతో ఎంత మొత్తము వెలువెచ్చించినను చాలదు. ఆయువకు తగినభార్య ఉండవలె ఉండును. సినిమా సిగరెట్టు మొదలయిన భోగములు నిత్యము హాజరు పట్టీలో నుండవలె.

చాల నికృష్టతరుణము తటస్థించినది. ఈసమయమున స్త్రీలందరు మేలుకొనవలెను. నేనయిన నేమి, నాభర్తయైన నేమి, ఏటులైన సంసారమునకు లోటురాకూడదు. ఆసేటభిమానము పోగొట్టుకొనకుండ, అనవసరమైనరాణివాసము వదలిపెట్టి, స్త్రీ సహజమైన బద్ధకము వదలివైచి ముందంజ వేయవలె" ననే ఉత్సాహము ప్రతిస్త్రీకికలిగిన, లోకమంతా కోకించివేసె యీ ఆర్థికమాంద్యమును పారద్రోలే ఉపాయములు అందుకు తగిన సదుపాయములు చాల గలవు!

మొదట తనసిరిగలుతులు భార్యయైన ఆమె చక్కగా ఎరిగియుండవలెను ఆదాయవ్యయములపట్టికను సూత్రధారిణి తానే అనుకొని ప్రతిపనిచేయునపుడు, ప్రతిపైస ఖర్చుపెట్టునపుడు జాపకమునందుంచుకొనినచో ఒకవిధమైన పరివర్తనము మనకునందు కలుగ గలదు, ఇంతమొత్తమున యిల్లుపిల్లలు, భర్త, అందరిఖర్చులు గడుపవలెనని సంకల్పము మొదలు కావలెను. ముఖ్యమైనవి ముందుఖర్చుపెట్టి అప్రస్తుతమైన ఖర్చులు ఉంచిన పెట్టవలెను, లేకున్న తరువాత యని మనసులోపెట్టుకొనవలెను. ప్రాణము పోయినను పాతింటయొక పైసనైన లేకలదని నియమము ఏర్పాటుచేసుకొనవలెను,

సాధారణముగా స్త్రీలు చేయగలిగిన పరిశ్రమలు గృహమున కావశ్యకమైనవే యుండును స్త్రీలలో కలావిదులు చాలగలరు. గృహాలంకరణము పాటసంట ఆ పెండ్లికుములను చిత్రించి తగుపెలను విక్రయించవచ్చును ఆమె కవయిత్రి అయిన పుస్తకములను రచించి సంపాదింపవచ్చును. ఆమె గానప్రియురాలైన నలుగురు బాలికలకు విద్యాదాన మొనరింపవచ్చును ఆమె వ్యాసకర్త్రిఅయిన వ్యాసములను వ్రాసి పత్రికలకంపి తద్వారా ఆర్జింపవచ్చును. ఆమెకు కుట్టుపనివచ్చిన అందునుంచి ఆర్జన చేయవచ్చును.

తెనుగు తకుట్టుపుయంత్రముల సహాయమున బాగుగా ఆర్జింపవచ్చు. హైదరాబాదులో మాదువాలుగు మహారాష్ట్రయువతుల దుకాణములుగలవు గౌనులు, షర్టులు, జల్లపైన వరదుట్టులు, మొదలగునవి చక్కగా తయారుచేసి ఏదైనఒకదుకాణదారునకు యిచ్చి కుటుంబవచ్చును కొందరు స్త్రీలకు అద్దకము మీద చాలయిష్టముండును. వారిఅట్టిమీద అద్దకముతో యిట్లు చేయవచ్చును కొందరు స్త్రీలకు పూలనిన చాలయిష్టము. మాలలుకట్టుకొనవలెననిన బద్దకమూ ఆసంపటివారికి మాలలు సప్లయిచేయవచ్చును ఇదంతయు తన నాలుగుగోడల మధ్య పూర్తిచేయవచ్చును. మనరాష్ట్రములో జడవేసుకొనవలెననిన ఒద్దకము గలవారుగలరు కొందరు స్త్రీలు బజారునుంచి జడలను కొనితెచ్చుట సాధారణయును, పూలు ముడిచిన ఆరణావంతునను, తీసుకొని అలంకరించి పెళ్లిమరు ఊరక మాట్లాడుటకు వచ్చినట్లే వచ్చి అరిందురు

సాధారణముగ గృహమునకేవి అవశ్యకమో వాటిలో స్త్రీలు దిట్టములయి ఉండిన అన్ని విధముల ఉపయోగపడును, వంటశాలలోనికి కావలసిన పొళ్లు కొన్ని స్త్రీలే తయారుచేసి అమ్మకమునకు పంపవచ్చును.

ఏదియైన బాగుపడదలచుకొనిన ఉపాయములకు తక్కు-వలేదు కాని మొత్తమునకు స్త్రీలందరు కంకణబద్ధులయి, తాము అలంకరించుకొని నాట్యంచెయ్యంత్రములను మిరిచి, నాకుగూడ బాగమున్నది యీ దుస్థితిలో, నేను ఏమంతచేతగానిదాననా? యని రోషమువహించి పని చేయవలెను.

స్త్రీయన శక్తిఅవతారము. పట్టుదలతో పనిచేసిన లోకములన్ని తారుమారు చేయగల అణువులుగలవు ఆమెశరీరములో కాని అవి నిద్రావస్థలో నున్నది వాటిని మేలుకొలిపే భారము సోదరీమణులలో నున్నది.

ముఖ్యమైన గమనిక ఏమన, యిప్పటున స్త్రీలు నెపముపెట్టబడిన విషయములు ఎన్నియోగలవు. అధికసహాయము స్త్రీలు చేసిన హీనమనరియు, గౌరవ లోపమని చాలమంది అభిప్రాయము తాము చేయదగినదా అందరిని వివత్సాపడుచేయగలుగు స్త్రీలలో సర్వసామాన్యము గాకలదు. అటువంటివారిని లెక్క-చేయక పదిమంది బయలుదేరిన వీరిబలమెక్కు-వయి వృద్ధిలోనికి వచ్చును, తుదకు వారు సత్యమును గ్రహింపగలరు.

సంస్థానముల వార్తలు

ఆయుర్వేద కళాశాల

ఇండూరు సంస్థాన ప్రధాన మంత్రి యస్. యం. బాపన్నగారు కేంద్రభారత విద్యాద్యమండలి యాజమాన్యమున స్థాపించబడిన ఆయుర్వేద కళాశాలకు ప్రారంభోత్సవము జరుపుచు, ఆయుర్వేదశాస్త్రమందు ఇంకను పరిశోధనచేసి శాస్త్రవృద్ధి చేయవలెననియు, ఆయుర్వేదౌషధములను అంతటను ఒకేవిధమగు ప్రమాణము ప్రకారము తయారు చేయుడగునని యు చెప్పిరి.

కాంగ్రెసుసంస్థలనిషేధము

తికంఘుర్ సంస్థానములో కాంగ్రెసుసంస్థలు పెలకొల్పరాదని ఉత్తరువులు అయినవి పెలకొల్పినవారలు, కాంగ్రెసుసందేశమును ప్రచారము చేయువారలు సంస్థానమునుండి తరిమివేయబడుచున్నారు. తికంఘుర్ సంస్థానము మహాకోసలమను కాంగ్రెసు రాష్ట్రములో చేరినదికావున ఆ సంస్థానమందలి కాంగ్రెసునాయకులు తమకు కలుగుచున్న కష్టములనన్నిటిని మహాకోసల రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమునకు తెలుపుకొనివారు అందుపై ఆ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు శేఠ్‌గోవిందదాస్ ప్రతాపసింగుగారు ఈవిషయమున జవహర్లాలు పండితునితోకలిసి మాట్లాడి సలహా పొందుటకై వెళ్లిరి అలహాబాదునకు వెంటనే కాంగ్రెసు ప్రచారకుల చేతులలోనుండి ఊపసంహారించబడినదని తెలిసినమీదట, మహాకోసల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు ఆసంస్థానములో స్థితిచాల భయంకరముగనున్నదని భావించిరి.

జగద్గురు నిర్యాణము

కొల్హాపూరు సంస్థానములో చేరిన శార్వేరపీఠ జగద్గురు శంకరాచార్యులవారు ౨౫ అక్టోబరువాడు కొల్హాపూరులో మఠములో నిర్యాణము చెందిరి. వారు ౧౫ రోజులనుండి కామెర్ల జబ్బుగానుండిరి వారికియిప్పు డెంబైఏండ్లు, వారు ౧౫ ఏండ్లుగా అధీశాధిపత్యమును నిర్వహించిరి కళేబరమును ఒకపల్లకీలో రాజచిహ్నములతో పంచగంగానదికి ఊరేగింపుతో గొనిపోయి నదీప్రవాహమధ్యమందు త్రోసివేసిరి ఉత్సవములో అనేక జనులతోగూడ కొల్హాపూరు సంస్థాన రాజవంశీయులుకూడ నుండిరి.

హిందూ వివాహసత్వము

హిందూ వైవాహిక రిజిస్టరీ పద్ధతి ప్రవేశ పెట్టుట

హైద్రాబాదు ౧౩ అక్టోబరు

హిందూ వివాహసత్వ సంరక్షణముగూర్చి హిందూసంఘమందలి వివిధ వర్గములవారు ప్రభుత్వమువారికి విశదపరచుటవలన నిజాం ప్రభుత్వమువారు విషయమున మతశాఖయందు హిందూ వైవాహిక రిజిస్టరీపద్ధతి ప్రవేశపెట్టుటకొరకు ప్రసాదించియున్నారు ప్రస్తుత మీకార్యము నగరరక్షకశాఖవారి పరమొనర్చబడినది హిందూసంఘమునందు జరుగు వివాహ మీశాఖవారు ప్రత్యేకముగాపెట్టిన రిజిస్టరులలో రొుట్టి వరుసముతో లిఖించుచుందురు ఈవిషయమునందు పోలీసుపటేలులు ప్రతిబంధకరచనందుటకు తెలుపబడినది. ఇష్టపూర్తిగా తెలుపబడిన వివాహములు మాత్రమే దీనియందు చేర్చబడుచుండును అవసర విషయములు మాత్రమే రిజిస్టరులో చేర్చుటకు తెలుపబడినది. సర్వ సామాన్యముగా వివాహసందర్భములో జరుపబడుచుండు ఆచారములు, పద్ధతులు దానియందు చేర్చకుండుటకు హెచ్చరింపబడినదని ప్రభుత్వమువారి ప్రకటన శాఖవారు తెలుపుచున్నారు

సవర్ణ హిందువుల ప్రమాణము

గాంధిమహాత్ముడు జ్ఞాపకము చేయుట

"ఈ వారపత్రిక ఎవరికై ప్రారంభించబడియుండెనో అహరిజనుల విషయము లిప్పుడు తెలుపబడి, నానా ప్రకారములగు విషయములిందు వివరింపబడుచున్నవని హరిజన సేవకులకు జ్ఞాపకముచేయుచున్నాను" అని గాంధిమహాత్ముడు హరిజనపత్రికలో వ్రాయుచు, "అతడు చెప్పినది సగము సత్యము" అనుచున్నాడు. అవెట్లో నిరూపించి తిరిగి ఇట్లనుచున్నారు

"నేను కాంగ్రెసువారు మంత్రిపదవుల స్వీకారము చేయవలెననుటలో నా ఉద్దేశ్యము కార్యస్య రాహిత్యవిధానము ద్వారా విజయము సంపాదించవలెననియే దానికి వివిధములకుల స్నేహమెట్లు అవసరమో, అట్లే హిందువుల హృదయమునుండి అస్పృశ్యతా భావమును తొలగించుటయు నటులే ముఖ్యమని నేను చెప్పవలసిన అవసరములేదు. కాబట్టి, హరిజనసేవకులు సవర్ణహిందువుని హృదయమును హరిజనుల హృదయమును కరగించుటకై రెండింతలప్రయత్నము చేయవలెనని యున్నది. సవర్ణహిందువులకు మనము వారలు, ౧౯౩౨ సెప్టెంబరు ౨౫వ నాడు బొంబాయిలో మదనమోహన మాలవ్యాపండితుని అధ్యక్షతన జరుపబడిన అఖిలభారత సభలో, గైకొనిన పవిత్ర ప్రమాణమును జ్ఞాపకము చేయవలెను. అప్రమాణ మీ క్రింద యుల్లేఖించబడినది

"ఇకమీద హిందువులలో నెవడుగాని తన జన్మనుబట్టి అస్పృశ్యుడుగ నెంచబడరాదనియు, ఇంతవరకును నిర్లెంచబడినవారలకు ఉమ్మడిబావులను, ఉమ్మడిబడులు, ప్రభుత్వ నిర్మితయులగురోడ్లను, ఇంకను ఇతరములైన ఉమ్మడి సంస్థలను ఉపయోగించుకొను విషయమున తక్కిన హిందువులకుగల హక్కు-లే యుండవలెనవియు ఈమహాసభవారిచే నిర్ణయించనైనది. అవకాశము చిక్కి-నతోడనే మొట్టమొదట ఈహక్కు-ను శాసనబద్ధము చేయవలెను, స్వరాజ్యము రాకపూర్వము అట్టిశాసనము చేయబడకయుండినచో, స్వరాజ్యము వచ్చినపిమ్మట మొట్టమొదట చేయబడు శాసనములలో నిదియొకటై యుండగలదు,

మరియు ఇపుడు అస్పృశ్యులనబడుచున్నవారల కంటుగట్టబడియున్న సాంఘికా సౌకర్యము లన్నింటిని, దేవాలయములలో ప్రవేశించు విషయమునకల ఆటంకమునుకూడ, న్యాయమైన దౌర్జన్యరహితమైన ఉపాయముచే, స్వల్పకాలములో తొలగింపజేయుట హిందూ నాయకులందరి విధియై యుండగలదని అంగీకరించినాము"

రాష్ట్రీయ వార్తలు

దసరా సమావేశ మహోత్సవము

ఆంధ్ర ప్రచారకుల గంభీరోపన్యాసము

(స్వకీయ విలేఖరి)

నిజామాబాదు అబాను ౧౭

దసరానాడు ఆర్యసమాజకులు సమాజమున ఓంకార పతాకధ్వజ స్థాపనజేసి పతాకవందనగీతములు తెనుగులో, హిందీలో చదివిన పిమ్మట ఓంకారపతాకమును చేతనిడుకొని జాత్యుద్ధరణగీతముల పాడుచు, సమాజమునుండి గతవత్సరమువలె బయలుదేరిరి. బొబ్బలమ్మ రథము నడిచెద్ద శ్రీ కాశీనాథరావు వకీలు ఆర్యసమాజ ప్రధానియగు శ్రీ రుక్మారెడ్డివకీలుగారిని మరియు "సేవాదళము"ను దసరానుగురించి దేవాలయమందు జరుగుచున్న పండిత శ్రీనివాసాచార్యులవారి ఉపన్యాసమును వినుట కౌ హ్వానించిరి. ౧౫ నిముసములు వినినతరువాత తమ కార్యక్రమానుసారము ప్రధాని యొక్క మను ప్రబోధగీతములు పాడుచు బయలుదేరిరి. వీరివెంట "సేవాసమితి"వారును గణేశ మండలివారును, కిష్టా-సోదరులును, ఒకరివెనుక నొకరు వరుసగా ఆర్యసమాజకులు శ్రీయుత మునిపల్లి గిరయ్యసేటుగారి ఉద్యానవనమునను, మిగతావారు, శమీవృక్షమువద్దకిని వెడలిరి. సభాజనుల సంధ్యావందనానంతరము ఆంధ్రప్రచారకులగు శ్రీ మంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారులేచి, "దశరా"యనగా మనలోనుండు "కామ,క్రోధ,లోభ, మోహ,మద,మాత్సర్య డంబ, వాగ, ద్వేష, ఈర్ష్య"యను పది దుర్గుణముల నిర్మూలన మొనర్చుటయనియు, శ్రీరాముడు, అర్జునుడు, పైదుర్గుణములను లోనుగాక, దుర్మార్గుడైన రావణుని, దుష్టులైన కౌరవులను, ఒకిమాల్చి విజయముపొందినది నేటిదినమేయగుటచే దీనికి "విజయదశమి"యని పేరిడిరనియు శత్రువులను జయించవలెనినచో ముదలు జితేంద్రియులు కావలెననియు, అప్పుడే హైందవుల పూర్వప్రతిష్ఠ నిలుపగలుగుదురనియు, నిజమైన"దశరా"శేయుటయనిన విశేషనియు, మాధ్యమైన అర్థరహితమైన పనులచేయుట వ్యర్థమనియు ముఖ్యముగా, క్షత్రియులు నేటికొజు సదాచారపరులగుటకు, దీక్ష గొనవలయుననియు దుష్టశిక్షణ శిష్టరక్షణగాకరకు ముందంజవేయవలెననియు, పరాధీనమైన దేశమును దరించవలెననియు అప్పుడే మనము మానవకోటిలో లెక్క-కురాగలుగుదుమనియు నుడివిరి.తరువాత "ఆర్యవీర సేవాదళ"ము ప్రబోధగీతములు పాడుచు రాత్రి ౧౦గంటలకు సమాజమునకు చేరిరి.

ఆగమనపు యేర్పాట్లు

ప్రధానామాత్యులగు సర్ అక్బర్ హైదరిగారు యీనెల ౨౧వతేది యిచ్చటికి విజయము చేసెదరు యిచ్చట వీరిఆగమనము పురస్కరించుకొని పోలీసుద్యము అలంకారములు వివిధ వర్ణపతాకములు తోరణములను విద్యుద్దీపములతో దుడుకైన ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రధానామాత్యులు యిచ్చటనుండి నిర్మలవద్దనున్న వాటర్ ఫాల్ కును, నిజాంసాగరమునకు వెళ్లెదరని

ఉస్మానియా గ్రంథాలయము

ఇచట సుమారు రెండు సంవత్సరములనుంచి పై గ్రంథాలయము ప్రభుత్వమువారిచే నడపబడుచున్నది. యీగ్రంథాలయమునకు శ్రీశ్రీ దోమకొండ సంస్థానాధీశులు భూరి విరాళము నొసగియున్నారు. ఇంకా తదితర ఆంధ్రప్రముఖులు విరాళములనిచ్చి తోడ్పడియున్నారు. గుజరాతీయులకు దినపత్రికయు, రాష్ట్రీయులకు మహారాష్ట్రీలకు వివిధపత్రికలును ౨౦౦ గ్రంథములుగలవు. ఇంకా ఆంగ్లదిన,వార,పత్రికలున, ౧౫౦ ఆంగ్లగ్రంథములుగలవు, సుమారు ౧౦ ఉర్దు దిన, వార,మాస,పత్రికలున, సుమారు వేయిగ్రంథములకు మించియున్నవి.కాని ఆంధ్రులకు ఒక గోలకొండపత్రికయు, ౨౦ పుస్తకములుమాత్రము గలవు.

ఆహ్వానసంఘ కార్యాలయము

ఆరవ ఆంధ్రమహాసభయొక్క ఆహ్వానసంఘకార్యాలయము గుంటూరు ఆంధ్రబ్రాహ్మణ కాఫీహోటలు మేడపైన యేర్పాటు చేసియున్నారు. చందాలవసూలుకై తాలూకాలకు రశీదులు పంపియున్నారనియు, చందాలు వసూలగుచున్నవనియు తెలియుచున్నది.

దసరా పండుగ

("గోలకొండ" విలేఖరి)

భువనగిరి అబాను ౧౩

ఈ సంవత్సరము దసరాపండుగ చాల ఉత్సాహముతో జనది ఊరేగింపులో భజనమండలుల వారందరును జండాలతో భజనగీతములుపాడుచు పోలీసు దుర్గం తాలుక్దారు, తహసీల్దారు, మున్సిఫుగారలు ఉత్సవమునందుపాల్గొని శమీపూజ తరువాత జమ్మిపత్రిని స్వీకరించి వెడలిరి.

తరువాత జె నరసయ్య, వెంకటరావుగారలు శమీపూజా మాహాత్మ్యమును, హనుమదాలయ పునరుద్ధరణనుగురించియూ, కృష్ణారావు పంతులుగారు ఉత్తర గోగ్రహణమును గూర్చియు ఉపన్యసించిరి

ఇచటికి మూడుమైళ్ల దూరమునందుగల అనాజీపురమునందు ఈ సంవత్సరము ధూంధామునందు గొర్రెపోతును బలి మొనగటమూరుగా, పెంకొయతో శాంతిపూజ జరిపినట్లు వార్త వచ్చినది.

సేవల కాజ్ఞ దొరకకుండుట

స్థానిక వైశ్య ప్రముఖులగు శ్రీ గార్లపాటి వీరయ్యగారు గోకులాష్టమి, గణపతి నవరాత్రముల సందర్భములలో సేవదీయుట కనుమతి కోరగా నిరాకరింపబడెను. పునః దసరాపండుగ సమయమున సేవదీసికొనుటకు అబాను ౧౩వ తేదివాడు దరఖాస్తుపంపుకొనగా అదియు సకాలమునకు రాలేదని నిరాకరింపబడెను.

గణపతిగతి

బాల భజనమండలి పక్షమున గణపతి యూరేగింపునకై అనుమతికోరి నెలదినములు గడచినవి. ఇదివరకును అనుమతి అనుగ్రహింపబడలేదు. దీపావళిలోగానైనను అనుమతి ప్రసాదింపబడినదిగా మరల నొకదరఖాస్తు పంపుకొనిరని తెలియుచున్నది.

పఠనమందిర ప్రతిష్ఠాపనము

("గోలకొండ" విలేఖరి)

చందూరు అబాను ౧౦

శ్రీ ఈశ్వరనామసంవత్సర ఆశ్వయుజ శుద్ధ దశమి గురువారం (విజయదశమి)రోజున, ఈ గ్రామమున జంగిం నాగయ్య, కోటయ్య, మల్లయ్యగార్లు మనఃపూర్వకముగ అర్పించిన గృహమున పఠనమందిరము స్థాపించబడెను. ఈపఠనమందిరమునకు కీ॥శే॥ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి పేరున "ఆంధ్రరత్న పఠనమందిరము"అని నామకరణము చేయబడినది. ఇందు ప్రస్తుతము ఆంధ్రవారపత్రిక, కృష్ణాపత్రిక, భారతి, గోలకొండపత్రికలు వచ్చుచున్నవి. ఈపఠనమందిరమునకు తాత్కాలికముగ అధ్యక్ష కృత్యములను అంబటిపూడి వెంకటరత్నంగారు వహించుచున్నారు.

హంపిశంకరాచార్యస్వామి

గద్వాలకు వెడలుట

(ఒకవిలేఖరి)

కార్వపాడు, అబాను ౮

ఈగ్రామమందు హంపి విరూపాక్ష సంస్థాన శ్రీజగద్గురు శంకరాచార్యస్వామి దేవి నవరాత్రములు మహావైభవముతో జరిపిరి. స్వామిగారిచటినుండి గద్వాల సంస్థానమునకు ప్రయాణమై వెడలిరి

మహమ్మదీయునిహత్య

(ఒకవిలేఖరి)

చాదరిపల్లి; అబాను ౧౫

ఈగ్రామము మహారాజాబహాదురు జాగీరులోచేరినది. గ్రామమునందుగల యొకబావిలో ఒక ముసల్మాను శవముతేలగా శవమును ఇబ్రాహీంపట్నం డాక్టరు పరీక్షకు పోలీసువారు పంపిరి. మహమ్మదీయుడు రొమ్మునైనను పీకనైనను గ్రుద్దుటవలన మరణించెనని డాక్టరు తెలిపెను. ఆ మహమ్మదీయు డేయూరివాడైనది తెలియుటలేదు.

దసరాసమావేశము

(ఒకవిలేఖరి)

మెట్టుపల్లి; అబాను ౯

స్థానిక ఖాదీకార్ఖానా ఆవరణయందు గ్రామప్రజల సభయొకటి సమావేశమయ్యెను. శ్రీ వమనం శ్రీనివాసరావుగారు విజయదశమి ప్రాముఖ్యతనుగూర్చి యుపన్యసించిరి.

పండరిభజన సంఘస్థాపన

(ఒకవిలేఖరి)

నారాయణపురం, అబాను ౧౦

ఈ గ్రామము నల్లగొండజిల్లా జనగాము తాలూకాలోచేరినది. ఇచ్చటి జనసంఖ్య ౧౧౭౫. ఇచట నవీనముగా పండరిభజన సమాజం నెలకొల్పబడినది. విజయదశమి పండుగ జయప్రదముగా జరిగి దుర్గాపూజ నిమిత్తము సుమారు ౫-౬ గొర్రెలను బలియొనర్చిరి.తదుపరి శమీపూజానంతరము సభసమావేశమైయుండెను. సభలో శ్రీమాన్ టి. చక్రపాణిగారు జీవహింసను ఆక్షేపించుచు ఉపన్యాసము గావించియుండిరి. ఇందుకు సభ్యులెల్లరు అనంగీకారమై కరతాళ జయజయధ్వానములతో శ్రీయుత చక్రపాణిగారి అభిప్రాయముతో ఏకీభవించిరి. తదుపరి పండరిభజన సమాజమువారు భజనజరిపిరి.

జటప్రోలు దసరావినోదములు

(ఒక ప్రేక్షకుడు)

చిరకాలమునుండి ఆచారాను పరంపరముగా సాగుచున్న యీసంస్థాన దసరాలేడుకలు ఒక సంవత్సరముకంటె మరియొక సంవత్సరము ఆనంద సంధాయకములై సాగుచున్నవి. ప్రస్తుతము మహారాజ్ఞిమతల్లియగు శ్రీవేంకటరత్నమాంబ ధర్మ కల్పవల్లీమతల్లి గారి పరిపాలనమున యీయుత్సవములు నేత్రానురంజకములై మనోహరములై యున్నవనుటకు దూరదేశములనుండి గుమిగూడు ప్రజలసంఖ్యయే యిందుకు ప్రబలనిదర్శనము.

మహారాణీగారు పీఠసాధలపాలిటి నిరతాన్న ప్రదాతలని లోకఖ్యాతిగాంచి యుండగా యీసమయమున వివిధ వీదలకు అనాథులకు అన్నదాన, వస్త్రదాన, అర్థప్రదానమొనరించియుండిరో తిరిగిచెప్పుట చర్విత చర్వణమే.

శ్రీకుమార రాజావెంకట జగన్నాథరావు బహద్దరుగారిచే యథాప్రకారముగ శాస్త్రీయముగ హిందూశాస్త్రధర్మానుసారముగ సరస్వతీపూజావిధానమును, మహార్నవమిరోజున శ్రీవారియుల వేల్పగు భైరవపూజయు, ఆయుధపూజయు సక్రమముగ జరిపించిరి.విజయదశమిరోజున శ్రీకుమార రాజా బహద్దరుగారును వారి కుటుంబమువారును గజరథారూఢులైరి ఏకాదశిపర్యాదినమందున రథోత్సవము బాగుగ జరుపబడియె. శ్రీకుమార రాజా గారు పాదచారులై రథమువెంబడి వచ్చుటజూచి ఈసంస్థాన ప్రభువుల కనాదినుండియు దైవభక్తి కడుమిన్న యని చెప్పకచెప్పెడిని మహారాణీగారు భద్రాచల, బుగ్గరామేశ్వరక్షేత్రాదులయందు గావించిన భగవత్కార్యములను సంస్థానమున రత్నలక్ష్మీదేవాలయ స్థాపనమును శ్రీవారిభక్తిలో కొదవ పాయమును తిరిగి క్రొత్తజేసి చెప్పనేటికి! శ్రీమహారాణీగారికి శ్రీకుమార రాజా బహద్దరువారికి శ్రీరాజ కుటుంబమువారికి భగవానుడు సంపూర్ణాయురారోగ్య భాగ్యశ్రీలను ప్రసాదించుగాక.

ఈసంవత్సరము ఉత్సవములలో మరియొక విశేషమేమనగ, శ్రీ బొబ్బిలిరాజా గారి సోదరులును శ్రీ తేలప్రోలు జమీందారులగు శ్రీరాజా శోభనాద్రి అప్పారావుగారి జామాతలునగు శ్రీరాజా జనార్దన రంగారావుగారిని యీనడరాలను శ్రీమహారాణిగారు ఆహ్వానించిరి నగరసమీపమందున్న జఫర్ హైదావముమండి నగరులోనికి వచ్చుపర్యంతము సంస్థానరాజమర్యాదల ననుసరించి శ్రీమహారాణిగారు శ్రీరాజా జనార్దన రంగారావుగారికి తగురీతి స్వాగతమిచ్చిరి.

ఇట్టి మహోత్సవసమయమున రాజాజనార్దన రంగారావుగారు శ్రీకుమార రాజాబహద్దరు వారితోసహ వివిధ భూజావిధానములయందున నేమి మహావైభవముతో ప్రతిసంవత్సరమువలెనే జరుపు మైదానమున జరుపబడు గుఱ్ఱపుపందెములు మొదలగు క్రీడావినోదముల యందున నేమి పాల్గొనినవారగుటంజేసి ప్రజలయుత్సాహమునకు ఆనందమునకు మరికొంత ప్రోత్సాహకరముగ నుండెననుట అతిశయోక్తికాదు.

శ్రీరాజా జనార్దన రంగారావుగారికి జనార్దను డారోగ్య భోగభాగ్య సంపత్తిని ప్రసాదించుగాక.

ఆబ్కారీ దారోగాగారి విచిత్రపద్ధతి

ఒకనెలపైకము దప్తరముఖర్చుకు ఇవ్వవలెనట.

అమ్మారు ౧౫ అబాను

ఈతాలూకా గ్రామములలో అబ్కారీ దారోగా గారవలంబించుచున్న పద్ధతి చాలవిచిత్రముగాగలదు. రాష్ట్రీయసంతకప్రతి గ్రామములలో అబ్కారి ముస్తాజరులు ప్రభుత్వమువారికి ౧౨ మాసములకిస్తులు చెల్లించుచున్న యీప్రాంతమున ౧౩ మాసములది దారోగాగారు వసూలు చేయుచుండుట శాఖవారిప్రత్యేక ఆజ్ఞయోయేమో తెలియకున్నది.

వీరుముస్తాజరులవద్దనుండి ౧౨ మాసముల పైకము సర్కారువారికిని ౧ నెలపైకము తమ దప్తరము ఖర్చుక్రింద నిర్ణయముగా వసూలు చేయుచున్నారు,ఇచ్చినవారిక్రియలు ఇష్టాధీనములు,ఇవ్వనివారికి నానాకష్టములు సంభవించుచున్నవి. ఇంతేగాక వీరిపై నేరమారోపింపబడి న్యాయస్థానములకు లాగబడు చున్నారు. వెంకటేశ్వరులు ముడుపు చెల్లించినవారు తమ యిష్టాఫారకం ప్రకారము యీతచెట్లకొమ్మలగురించి వసూలు చేసుకొనవచ్చుననియు, వారివ్వని పక్షమున స్వయముగా యిప్పించెదనని అభయమిచ్చుట అన్యాయము.

తాలూక్దారు గారి కీవిషయము ప్రజలు ముస్తాజరులు తెలిసినను న్యాయముకలుగకుండుట వీరి దురదృష్టము,ప్రభుత్వమువారీవిషయములు గమనించి అన్యాయము నుండి రైతుల ముస్తాజరుల రక్షించుట ముఖ్యము.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ ఏజెంట్ల సంఘము

సికింద్రాబాద ౭ అబాను

"౮-౧౦-౩౭ తేదీన ఇన్సూరెన్సు కంపెనీ పక్షమున నిజాం రాష్ట్రమున పనిచేయు ప్రతినిధులసంఘము స్థాపించబడినది కంపెనీ డైరెక్టరగు డైరెక్టరగు, వేమూరి దుర్గా నాగేశ్వర రావుగారు ప్రారంభోత్సవము సికింద్రాబాదు బన్సీలాల్ పేటయందు జరిపిరి. కార్యదర్శిగారగు మంగయ్య పంతులుగారి ఆతిథ్యసేవ చీఫ్ ఏజంటగు ౼ జగన్నాథంగారి హితవచనముల తరువాత ప్రారంభోత్సవము ముగిసినది. సంఘమునకు శ్రీ కోడాటి నారాయణరావుగారు కార్యదర్శిగా యెన్నుకొనబడినారు.

ప్రస్తుతమీ సంఘము యొక్క ఆశయము ఆంధ్రఇన్సూరెన్సు కంపెనీ నిజాం రాష్ట్రమున ప్రచురపరచుట పట్టాదారుల యిబ్బందులను కంపెనీకి తెలియపరచి తొలగింపజేయుట ఏజెంట్ల హక్కులను కాపాడుకొనుట, ఏజెంట్లకు పాలసీల విజ్ఞానము కలుగజేయుట మొదలగునవి.

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం౹౹ర ఆశ్వయుజ బ౹౹ ౨

గురువారము

జిన్నాగారి జిగిబిగి

అఖిలభారత ముస్లింలీగుయొక్క లక్నో సమావేశమునకధ్యక్షత వహించిన జిన్నాగారి "హితవచనము" ఘోర సాంఘిక ద్వేష విషదీపూరితము. జిన్నాగారిజాతీయభావమిళితప్రకృతి పరిచయముగలవారలకు కిదియాశ్చర్యము గానుండదని మాభావము. సంఘద్వేషోద్రేకములో యుక్తి, హేతువులు తుంగలలోనణగద్రొక్కబడినదనుటనిశ్చయము.

"భారతదేశమునకు సంపూర్ణజాతీయ ప్రజాభాధ్య స్వపరిపాలనము" ముస్లింలీగుయొక్కఉద్దేశ్యమనియు,"ప్రజలకొఱకు ప్రజలచేనిర్వహించబడుచు, ప్రజలదిగనుండు ప్రజాప్రభుత్వము ఉన్నంతవరకు దానికి ఏపేరుపెట్టినను ఒకటే, యనినిర్వచించిన జిన్నాగారికి సంపూర్ణస్వాతంత్రము, భారతదేశముయొక్క లక్ష్యమని బలుకుటలో ఆక్షేపణ మేల కలిగెనో గోచరించుట లేదు. ఈసంపూర్ణస్వాతంత్ర్యములో సంపూర్ణశబ్దము జిన్నాగారికి రుచించకుండ వచ్చును. వారునూచితలక్ష్యనిర్వచనమందు సంపూర్ణశబ్దములేదు. తాముఉపయోగించినపదములకు బాహ్యవ్యాఖ్యప్రాయమే దేని జిన్నాగారిమనసులో నుండిననేదప్పు, వారాశించిన సంపూర్ణస్వాతంత్రము వారు నిర్వచించిన లక్ష్యమును ఒకటే.

కాంగ్రెసు పరిపాలనా రాష్ట్రములలో మంత్రివర్గములందు ముస్లింలీగు ప్రతినిధులను మంత్రాంగనిర్మాణమునకు గవర్నరునేల నాహ్వానింపకుండవలయునని జిన్నాగారి కనుమానముకలదు. జిన్నాగారు సూచించిన "ప్రజలకొరకు ప్రజలచే నిర్వహింపబడుచు, ప్రజలదిగనుండు ప్రజాప్రభుత్వరథము కొనసాగుట కేదో మార్గమొకటి యుండవలెను. రాజ్యమందలి ప్రతివ్యక్తి అధికారిగా పాలించుట లెఖ్ఖకు ఏపదిమందో నుండు రాజ్యములందే సాధ్యము కావచ్చును. ప్రజాయత్త రాజ్యముల చిరకాలానుభవముల వలనశాసనసభలో అధికసంఖ్యాకులుగల ప్రజాప్రతినిధుల పక్షమువారి ప్రధాన సహాయముతో మంత్రివర్గ నియామకముచే ప్రభుత్వభారము వహించుపద్ధతి ఆచారముగాగలదు. ఇదియేనేడు దేశమునందు అవలంబించబడినది. "ఇన్స్ట్రుమెంటు ఆఫ్ ఇన్స్ట్రక్షన్సు"వలన రాష్ట్రీయ గవర్నరులకు మంత్రివర్గనిర్ణయమునందు ముసల్మానులను చేర్చుటకు ప్రత్యేకాధికారములొసగినటుల పార్లమెంటరీపద్ధతి సంరక్షణభారనిర్వహణముగలదు. ఇంచుమించుగా ప్రతిరాష్ట్రమునందొక ముసల్మానుమంత్రివర్గమునందు చేర్చబడినను ముస్లింలీగు ప్రతినిధి లేడనుట కేవలము స్వాపరత్వము పరాకాష్ఠయందు ప్రతిబింబించుచున్నది. వీరిపూర్వలక్ష్యము, నేడవలంబించిన పద్ధతి రెండునొకటిగాగలవు.

"ఆకలి దారిద్ర్యములను గూర్చిన వర్ణనములు సామ్యవాద, కమ్యూనిజం సిద్ధాంతములకు మరలింపజేయ ద్వేశింపబడినవి. భారతదేశము వాటికి సంసిద్ధముగాలేదు" అని వచించుట సహార్లాలునెహ్రూ దేశించియేకాబోలు. భారతదేశములో సాంఘికవిభేద పరిష్కారముకు తగుమార్గమేమనివిచారించవలెనో జిన్నాగారు 'సాంఘికవిభేదసమస్య' స్వార్థపరులగు కొందరుదొంగనాయకుల కల్పనయనియు, జనుల బాధించునది ఆకలిదారిద్ర్యసమస్యగాని శాసనసభలు, మంత్రిపదవులుగావనియు సమాధాన మొసగిరి అది నిజము, సత్యము.

శాసనసభలో, మంత్రిపదవులలో ఉద్యోగములలో మతివాటిగా పదవుల నిర్ణయప్రాముఖ్యతయే యీసాంఘికవిభేదసమస్య యనవచ్చును. శాసనసభలోని అన్నిస్థానములు, ప్రభుత్వోద్యోగముల న్నియు జిన్నాగారి పక్షము వారికే ప్రత్యేకించిన అందరికి చిక్కగలవా? ఎందరు మింగిలిపోరు? రికుగా హాయిగా మోటారులలో తిరుగుటకు మంత్రిపదవులు విపరీతముగా కల్పింపబడు టసంభవమనునిశ్చయము జిన్నాగారు మరచిరి కాబోలు?

అట్లైనపుడు జనసామాన్యమునకు ముసల్మానులైననేమి, హిందువులైననేమి వారల కుటుంబముల జీవనముగడచు మార్గమెట్లను ప్రశ్నముఖ్యముగాక, మరియొకటియగునా? దేశములో ప్రజాబాహుళ్య ముఖ్యసమస్యాపరిష్కారమునకు శ్రద్ధవహించనియేనోనుగలవారలకో, ధనవంతులకో పోవు మంత్రిపదవులు, ఉన్నతోద్యోగములు మొదలగువాటిని పంచుకొనుటకై కీచులాటవివేకమనినుడివినజవాహరుసూక్తము సత్యసందేహమా? మొత్తముమీద జిన్నాగారికి ఉద్రేకములో దరిద్రులమొదను, క్షుద్బాధితులమొదను, అభిమానముకూడ నశించిపోయినది. ఇట్టి విచిత్రతర్కజాలములవలనవీరిపై జనసామాన్యముకుగల విశ్వాసమునందు శైథిల్య మేర్పడుట నిశ్చయము.

వ్యవసాయశాఖ నివేదిక

౧౩౪౪ఫ.

హెచ్. ఇ. హెచ్. నిజాం ప్రభుత్వము వారి వ్యవసాయశాఖయొక్క ౧౩౪౪ఫ నివేదిక ఉత్సాహాభరితముగా గలదు. వ్యవసాయశాఖాధ్యక్షులు శాఖయొక్క విధులను దిఙ్మాత్రముగ వివరించుచు శాఖాప్రయత్నముచే, క్రొత్తరకపుచెరకు పైరువలన రైతులకు సాధారణరకముల సేద్యముపైకలుగు లాభముకంటె రూ. ౧౪౩౯౯౦౦౦ లు హెచ్చు ఆదాయపు అంచనా వేయుచు, నివేదనవత్సరములో వ్యవసాయశాఖ వ్యయముకై మంజూరుచేయబడిన మొత్తము ౯౧౮౦౦౦ రూపాయలుమాత్రమేనని విశదపరచిరి. ఈమంజూరు మొత్తములో రూ ౩౩౬౦౪ వ్యయపరచక నిధిగయుంచబడిన ట్లు నివేదికాంతమున తెలుపబడినది. వ్యవసాయశాఖవారు ఒక్కచెరకలోనేగాక వరిమున్నగు పైరులలో లాభకరములగు క్రొత్తరకములను కనిపెట్టి వ్యాపింపజేయుచున్నారు ఆలాభమంతయు లెక్కజేసినచో, దానికై ఖర్చుచేయబడుచున్న ద్రవ్యము సార్థకమగుటయేగాక, శాఖాకార్యములను విస్తరింపజేయుటయు సమర్థింపదగినదను దానితో నంగీకరించుచున్నాము.

శాఖచక్రమంతయు పరిశోధనకేంద్రముచుట్టు తిరుగుచుండును. ఈపరిశోధనశాఖయందు ధాన్యములందేగాక, ఎరువులు, పశువులు మున్నగు ఇతరవ్యవసాయాంశములకు సంబంధించిన పరిశోధన జరుపబడుచున్నది. ధాన్యసంబంధములో,త్వరగా పంటనిచ్చునవి, ఆలస్యముగా పంటనిచ్చునవి, ఈరెంటికి మధ్యస్థములునగు మూడు తెగల క్రొత్త పరిశోధితులు,ఇపుడువాడుకలోగల జాతులకంటె ఎక్కువపంట నిచ్చునవిగా నిర్ణయింపబడినవి. త్వరగా పంటనిచ్చువాటిలో, హిమాయత్సాగరు నెం ౨౬౩ దొడ్డురకము, హిమాయత్సాగరు నెం. ౫౦౪ నాణ్యరకములు రైతులలో అప్పుడేవ్యాపించినవి. మరి నాలుగు రకముల వ్యాప్తిలన జరుగుచున్నది. వీనిని రెండుకారులు పండించ వచ్చును ఆలస్యముగా పంటనిచ్చు, మధ్యస్థముకొ నిర్ణయమేర్పడకున్నను జరిగినపరిశోధన ఆశాభరితముగా గలదు ఆముదాలలో, ఎక్కువచమురుగల గింజలు ఎక్కువగ నుడగలవి రెండు జాతులుగా తేలినవి సామ్రాజ్యవ్యవసాయశాఖవారి ప్రణాళిక ననుసరించి భారతదేశమంతటనుండియు బనుచేయబడిన ౧౧౧ నమూనాలలో రాష్ట్రమునకు అనుకూలించునవి పరీక్షించుటకై నిర్ణయింపబడినవి. ఎక్కువ పంటనిచ్చు గోధుమ, జొన్నలజాతుల నిర్ణయము లోపుచ్చురోగమునకు గురిగానివి తేలవలసియున్నవి. ప్రత్తిలో గావురాని నె. ౪, నెం. ౬ వాడుకలోనున్న వాటికంటె ఎక్కువలాభకరముగా నుండునని, ఔరంగాబాదు పర్భణిజిల్లాలలో ప్రస్తుతము కల్పైనుకుబడులు మంచివిగను. నిజాంసాగరుక్రింద తరిప్రత్తి జాతులను కనుగొనుటకు జరుగుచున్న ప్రయత్నములు నిర్ణయముగానలయును.

హిమాయత్సాగరులో కెమికల్ లాబొరేటరీ భవననిర్మాణము పూర్తిచేయబడెను అందు భూసారములు, ఎరువులు, నీళ్లు,విత్తనములు, చెఱకురసము, బెల్లములలో ౧౪౩౮ నమూనాల రసాయనపరీక్షచేయబడెను. బెల్లమునకు సంబంధించినపరీక్షలలో, ఈ రాష్ట్రపు బెల్లములో ఉప్పుదనము భూమిలోనున్నట్టి నచ్చినదనియు, కోయంబుత్తూరు చెరకురకములు ఆ ఉప్పుదనమును పీల్చివేయు గుణమును కలిగియున్నట్లును తేలినది.

క్రిమిశాఖలో జంకింపేటనద్ద పక్షుగావేసిన తమలపాకులతోటకు చుట్టుప్రక్కల తోటలను చీడపట్టినను, ఈతోటకు చీడ అంటకుండుటవల్ల, యిది ఉత్తమజాతికి జెందియున్నది ప్రత్తికాయను పీడించుపురుగు పట్టకుండజేయు పరిశోధన ముగియలేదు.

పశుశాఖాసంబంధమగు పరిశోధనలో ఎక్కువ పాలిచ్చునట్టియు మెక్కువ పనిచేయునట్టియు జాతులనుకనుగొనుటకై ప్రయత్నము జరుగుచున్నది. ౬౬ శుద్ధ జాతికోళ్ళు ప్రజలకు అమ్మబడినవి.

వరికి దొడ్డిఎరువుతో సగము నిసిఫాస్ఫేట్ ఎరువుకలిపి ఎరువుపాడ, ఆముదాలగానుగపిండిని కలిపి ఎరువును, వరివండించుభూమిలో నీరుల్లి, తెలంగాణాలో కర్రపోటీ లేకుండ పెరుగు చెరుకు రకములలో కోయంబుత్తూరు నెం. ౨౧౩, వేరుసెనగలో కంకి నెం. ౧౭ రకము, సజ్జలలో పక్షుల బాధను, అకాలవర్ష బాధను తప్పించుకొను కాన్పూరురకము, అకోలారకము, నాగపూరు నెం A. O రకపు గోధుమ జాతి మొదలగునవి పరిశోధింపబడినవి.

మొత్తముమీద కనపరచబడిన ఫలితములు సంతృప్తికరముగ నున్నవి కాని జరిగిన పనికంటె జరుగవలసినది ఎన్నిరెట్లు ఎక్కువకలదు. సామాన్యముగా రైతులను బాధించుచున్న దారిద్ర్యములో మంచిమార్పు నొడనూపనంతవరకు వ్యవసాయశాఖ దీక్ష ఒకగట్టుకువచ్చినట్లు చెప్పవీలులేదు. వ్యవసాయశాఖాధికారిగారు జిల్లాలలో ప్రచారమునకై ఇంకను యెక్కువ మంజూరు చేయవలెనని కోరుచున్నారు కాని ఇపుడు మంజూరుచేయుచున్న మొత్తములోనే, జీతములమార్పుతో, ఏర్పాట్లు చేయుటకు వీలులేదా?

ప్రూడియోలో నిప్పంటుకొనుట

లాహోరు ౧౯ అక్టోబరు

నిన్న పంజాబు ఫిలింకంపెనీ స్టూడియోలో రాత్రి ౧౦ గంటలకు నిప్పంటుకొనినది నష్టవివరము లింకను తెలియలేదు

మైసూరులో నాయకుల నిర్బంధము

కాంగ్రెసు రెండవ నియంత నియామకము

స్థానిక సంస్థల సమావేశములో నారిమన్ ఉపన్యాసము

(గోలకొండ విలేఖరి)

మైసూరు అక్టో ౫ ౧౯

మైసూరు సంస్థానమునందలి శ్రీ కె టి భాష్యంగారి అరెస్టువలన కాంగ్రెసు స్వచ్ఛందకులు క్షిప్రకరిస్థితులను వ్యాపింపజేయుటచే,నసరాపంచుకు పంగరపుల ఫార్వార్డకుడు సమావేశమైన కర్నాటకనాసీ పార్ట్‌యందు సభ్యులు మైసూరు సంస్థానమునందలి వివిధప్రాంతములందు సత్యాగ్రహమును జరుప నిశ్చయించుకొనినట్లు రూఢిగా తెలియుచున్నది

పరిస్థితులను యథాక్రమముగా నుంచుటకు వెంటనే ౩౦౦ వలంటీరులను సత్యాగ్రహమును జరుపుటకుగాను మైసూరు, బెంగుళూరు మొదలగు ముఖ్యపట్టణములకు పంపబడవలయునని తీర్మానింపబడినది వలంటీరు దళమును సాధ్యమగునంతత్వరలో పంపు ప్రయత్నము జరుగుచున్నది

చర్చ కనుమతి నిషేధము

మైసూరు ప్రజాప్రతినిధి సభ్యులును, సేటు కాంగ్రెసుబోర్డు కౌన్సిలు అఫ్ అక్షను డిక్టేటరులునగు శ్రీ కె టి భాష్యంగారు ప్రభుత్వమువారిచే అరెస్టు చేయబడినందులకు అసమ్మతిని ప్రకటించుచర్చను జరుప కొందరుసభ్యులు కోరగా దీవాన్ సర్ మిర్జా ఇస్మాయిల్ గారు అనుమతినొసగ నిరాకరించిరి.

మైసూరు రెండవనియంత

మైసూరు సంస్థాన కాంగ్రెసు సంఘము యొక్క కౌన్సిలు అఫ్ అక్షను మొదటి నియంతయగు శ్రీ కె టి భాష్యంగారు అరెస్టుగావింపబడుటవలన వారు కోలారు డిస్ట్రిక్టుబోర్డు అధ్యక్షులగు శ్రీ సి వెంకట్ రెడ్డిగారికి రెండవ నియంతగా నియమించిరి

శ్రీ కె టి భాష్యంగారొక ప్రతికా ప్రకటన గావించుచు కాంగ్రెసు ప్రచారము శాంతియుతముగా జరుపవలయునని కాంగ్రెసు సంఘమువారిని కోరిరి నియంతగా నియమింపబడిన శ్రీ వెంకట్ రెడ్డిగారికి ప్రజలందరును సహాయపడవలెనని యుద్బోధించిరి

ముగ్గురి కాంగ్రెసునాయకుల విచారణ

మైసూరు సంస్థాన కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ టి సిద్ధలింగయ్య, కాంగ్రెసు నాయకులగు తగడూరు రామచంద్రరావు, వీరకేసరి సీతారామశాస్త్రిగారలు, నగర మేజస్ట్రేటులగు శ్రీ కె గురుదత్తుగారి సమక్షమున విచారింపబడిరి కోర్టు ఆవరణయందుగల ప్రజాసమూహము జాతీయ గీతములను పాడుచుండుటచే న్యాయాధిపతి,సమూహమును చెదరగొట్టుటకై పోలీసు కాజ్ఞాపించిరి

ప్రభుత్వ న్యాయవాదులగు శ్రీ దొరస్వామి అయ్యరుగారు, పోలీసు సబిన్స్పెక్టరుపై అడ్డుసవాళ్లనువేసిరి సబిన్స్పెక్టరు తన వాఙ్మూలమందు నగరరక్షకశాఖ సహాయముతో తాను అక్టోబరు ౯వ తేదివాడు కాంగ్రెసు మందిరమును పరిశోధించి ౨౦౩ మైళ్లను స్వాధీన పరచుకొనెననియు, నిందితులను ౧౯౩౭ జనవరి నుండి తాను గుర్తించుననియు, నిందితులు కాంగ్రెసు పక్షమున పదేపదే సమావేశములు గావించుచు ప్రజాశాంతికి భంగము కలుగజేయుచున్నారనియు తెలిపిరి

నిందితుల న్యాయవాదులగు శ్రీ ఎస్. వెంకటపతయ్యగారు వాదించుచు తాము భాష్యంగారినుండి కొన్ని సూచనలను పడయవలసి యున్నదనియు, అంతవరకు సాక్షులపై అడ్డుప్రశ్న వేయ వీలులేదనియు తెలిపిరి అభియోగము విచారణ వాయిదా వేయబడినది.

స్థానిక సంస్థల సమావేశము

"ప్రజా ప్రతినిధులతో కూడిన స్థానికసంస్థలకు ప్రధానహక్కులుండి తీరవలయునని ప్రజలలో వివిధపక్షీయులకు వోటునొసగు అధికారముండవలయును అధ్యక్షుని ఎన్నుకొనే హక్కు సంస్థలకే యుండవలయును పరిపాలనాబాధ్యత నంతను మోయవహించి, తెటివారు అనవసర జోక్యమును కలిగించుకొనుటకు అవకాశ మొసగరాదు"అని మైసూరు సంస్థానములోని స్థానికసంస్థల సమావేశమున కధ్యక్షతవహించుచు శ్రీ కె ఎఫ్. నారిమన్ గారు ఉపన్యసించిరి.

ఉస్మానియా పట్టభద్రుల మహాసభ

("గోలకొండ" విలేఖరి)

౧౭అక్టోబరు.

నిన్న ఉదయము ౧౦గంటలకు సిటీకాలేజి భవనములో ఉస్మానియా పట్టభద్రుల మహాసభ కలీముద్దీన్ అన్సారి బి ఎ, యల్ యల్. బి. గారి అధ్యక్షతక్రింద జరిగినది.

ఆనరబిల్ నవాబు మిర్జాయార్జంగు బహద్దరుగారు మహాసభ ప్రారంభోత్సవము సలుపుచు విశ్వవిద్యాలయమునందు కలిగిన అభివృద్ధిపై సంతసము వెలిబుచ్చుచు భావి హైదరాబాదు చరిత్రయందు పట్టభద్రులు సలుపనున్న ఘనకార్యములు, వారిబాధ్యత వివరించుచు తగు కృత్యములకై ప్రయత్నించుటకు హితబోధ సలిపిరి

డాక్టరు సయ్యదుహుసేన్ గారు ప్రారంభోత్సవకులను, అధ్యక్షులను పుష్పమాలాలంకృతుల జేసిరి

అధ్యక్షులు యీరాష్ట్రమునందు చెటుల నవ్యభావోదయము యేర్పడినదియు, విద్యానైతికములందేగాక ఆర్థికరాజకీయ విషయములందు సహితము నవయుగమారంభమైనదనియు దీనివలన ప్రజలపైగల భారము ప్రభుత్వము, అధికారులు నిర్వహించవలసిన కర్తవ్యమును విశదీకరించుచు ప్రజల అవసరములను పరిస్థితులననుసరించి గమ్యస్థానమునకు చేర్చకుండిన అపారకళంక మేర్పడుననియు, రాష్ట్రశ్రేయోభిలాషులందరు స్వార్థరహితులై రాష్ట్రాభివృద్ధికి యున్నశాశయములతో కృషి సలుపుట పరమధర్మమనియు, ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనములపై అపారధనము వెచ్చించుట నిరర్థకమనియు అయ్యంగారు కమేటి రిపోర్టును గూర్చి చక్కగా విమర్శించుచు సదభిప్రాయ మొసగిరి

నవాబు మిర్జాయార్జంగు బహద్దురుగారి కోరికపై రెటైర్డుజనరల్ సర్ తేజబహద్దురు సప్రూగారు "విద్యార్థులు క్రియాచరణ సాధ్యజ్ఞానము నార్జించవలయును. నేడిదియే ముఖ్యసమస్యగా గలదు భారత దేశమందేగాక యూరోపునందు సహితము యీవిషయమే దృష్టి నాకర్షించుచున్నది. కాని భారత ప్రభుత్వమువారు యూరోపుఖండముతో విద్యాప్రణాళికలో అవసర మార్పులు కలిగించుటకు అనుమానించకుండుటయే ఖేదముగా గలదు." అని నుడివిరి "విద్యార్థులకు శిక్షణ తయారు చేయు పద్ధతి విగసించుచరాష్ట్రము విద్యావిషయమునందు గడించిన అభివృద్ధి ప్రశంసనీయముగా గలదు దేశభాషద్వారా విద్యగరపు పద్ధతి చాల అనుకూలముగా గలద"ని నుడువుచు "గ్రంథ ప్రదర్శనోత్సవము" ప్రారంభించిరి.

నిజాంరాష్ట్ర మహారాష్ట్ర మహాసభ

ద్వితీయ సమావేశము

నిజాంరాష్ట్రమహారాష్ట్రమహాసభ ద్వితీయ సమావేశము ఉస్మానాబాదు జిల్లానందు జరుగనున్నదనియు అచట ఆహ్వానసంఘమొకటి యేర్పాటయినటులను తెలియుచున్నది

ఆంధ్రమహిళా మహాసభ

నిజామాబాదునందు జరుగును

("గోలకొండ" విలేఖరి)

నిజామాబాదు, అజూర్ ౧౪

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ ఆరవ సమావేశసందర్భమున ఆంధ్రమహిళా మహాసభ జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి శ్రీమతి సంగెంరెడ్డి ఇందిరాదేవిజీ ఏ, గారు మహాసభకు అధ్యక్షురాలుగా నియమింపబడినని తెలియవచ్చెను.

భూరి విరాళము

హరిజన విద్యార్థి వసతిగృహమునకు

హైదరాబాదునందలి హరిజన విద్యార్థి వసతిగృహమునకు ఏండి (౫౦-౦-౦) రూపాయీల విరాళము నొసంగినందులకుగాను, నవాబుపేట రాణీగారగు మాలతీబాయిగారికిని, సేటు మంతెజెంగారగు రాంరెడ్డిగారికిని, కృతజ్ఞత నర్పించుచున్నామని హా వి వ గృహోధ్యక్షులు తెలుపుచున్నారు

మోటారు ఋణము

ఉస్మానియా కళాశాల ప్రొఫెసరులగు మహారాజుల్ హసన్ గారికి మోటారుకై రు ౩౪౦౦ లు ఋణముగా నొసగుట కంగీకరింపబడినది మోటారును ఫెడరల్ భీమా కంపెనీయందు భీమా చేయించవలసినదని తెలుపబడినది

ఆంధ్రసోదరీ సమాజము

సోమవారం ౧౮ అక్టోబరుతేదిన శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయమునందు సమాజపక్షమున శ్రీ సీతామహాలక్ష్మమ్మగారి అధ్యక్షతక్రింద సమావేశము జరిగినది నవరాత్రముల దసరా ప్రాముఖ్యతలో యుపన్యాసములు జరిగినవి.

బాల్యవివాహనిషేధము, స్త్రీల వారసత్వపు హక్కులగురించి శ్రీ వెంకటరంగారెడ్డిగారు శాసనసభయందు పెట్టినబిల్లుల విషయమును తెలుపుచు సంఘోద్ధరణమునకవి ముఖ్యాతిముఖ్యములని విశదపరచబడినవి శ్రీ రాజామణియను బాలిక "సుభద్రాపరిణయము"ను హరికథా రూపమున వచించి శ్రోతల నానందపరచెను మంగళానంతరం పండుపుఫలముల ప్రసాదములు జరిగి సభ ముగిసెను

జాగీర్దారుల రాయబారము

బోర్డుఆఫ్ గవర్నర్స్ జాగీర్దారుకాలేజి అధ్యక్షులగు నవాబు బసాలతుజంగ బహదురు (ప్రభువుగారి సోదరులు) గారివద్దకు జాగీర్దారుల పక్షమునుండొక రాయబారమేగి బాలురవలెనుల బాలికలకు విద్యాసౌకర్యములు కలిగించవలయునని దరఖాస్తుద్వారా తెలిపిరి

హైదరాబాదు

గ్రామర్ స్కూలులో సమ్మె

హైదరాబాదు నగరమందు సెయింట్ జార్జి గ్రామరుస్కూలులో సీనియర్ కేంబ్రిడ్జి తరగతిలోని విద్యార్థులలో హోదిహావర్ అను విద్యార్థియొక్క వర్తనము అసంతృప్తికరముగనున్నదను కారణముచే అతనిని తొలగించినందున, ౧౫మందికి పైగా విద్యార్థులు సమ్మెకట్టి, అతనినితిరిగి బడిలోచేర్చుకొనుతంతవరకు సమ్మె నడపుటకు తీర్మానించిరి ౧౫ అక్టోబరు నాడు సమ్మె కట్టినవారల సంఖ్య హెచ్చును తరగతులలో విద్యార్థులు లేకుండిరి. బడిలో మొత్తము ౩౦౦మంది విద్యార్థులుగలరు. ఈసమ్మె గత సోమవారము నుండి జరుగుచున్నది మొదటిరోజు కాంపౌండుగోడ కూడ కొద్దిగా పగులగొట్టబడగా కొందరు పోలీసులు కాపలాకు రప్పింపబడిరి విద్యాశాఖాధికారి ఆలీఅక్బరు గారి సహాయము కోరబడెను కాని వారిమాటవల్లకూడ సమ్మె పూర్తిగా విరమించుకొనబడలేదు విద్యాశాఖాధ్యక్షులిపుడు, ఈ సమ్మెనాయకులు కనుగొనబడినచో వారలపై చర్యగైకొనుటకు పూనుకొనినారు

ఈ సమ్మెకు పుట్టు పూర్వోత్తరములను గురించి నాగారికుల కొన్ని స్థానిక పత్రికలందు చెప్పబడుచున్నది కాని అధికార ప్రమాణము నమ్మకమైనది తెలియుటలేదు.

గోలకొండ ప్రత్యేక సంచిక

నిజామాబాదులో ౩-౪-౫- బహమన్ నాడు

శ్రీ మందుముల నరసింగరావు గారి

ఆధిపత్యమున సమావేశమగు

ఆరవ అంధ్రమహాసభ సందర్భమున

ప్రకటింప బడును

వ్యాసకర్తలు, కథకులు, కవులు, విమర్శకులు తమ రచనలను

డై ౧౫ నవంబరు౧౯) వ తేదిలోగా పంప ప్రార్థకులు

వార్ధా విద్యామహాసభ

పత్రికా ప్రతినిధులు ఆహ్వానింపబడరు

వార్ధా

త్వరలో నే సమావేశము కానున్న వార్ధా విద్యామహాసభను గూర్చి గాంధీ మహాత్ముడు ఒకు ప్రకటన గావించెను.

సమావేశము జరుగనున్న విద్యామహాసభ లో శాంతముగా సమాలోచనలు జరుగుటకై పత్రికా విలేఖకుల సభయును, వార్తాప్రచారక సంస్థల సభ్యులను కోరబడెను.

ఏర్పాట్లు కొంతవరకే సంకుచితముగా నుండుటచే ఈకోరికను నిరాకరించ వలసి వచ్చినందుకు చింతిల్లుచున్నాను. ఏకేనిర్ణయములు గావింపబడుచో వానిని, సాధ్యమగుచో అధికారరీత్యా క్లుప్తముగు సభాచర్యలును పత్రికలకు గొసగబడును.

పత్రికావిలేఖకులు సమక్షమున నుండుటవలన పరస్పర వ్యాదయాలు ప్రాయములను ప్రకటించు కొనుటకు ఆశయముగల ఈ మహాసభయందు ఆవాంతరము కలుగునని తలపవచ్చును.

గాంధీజీ సరిహద్దురాష్ట్ర ప్రయాణము

మూడునెలలవరకు నివాసమేర్పరచుకొనవచ్చును.

పెషావరు

[illegible]

లక్షరూపాయిలశిస్తు మాఫీ

హాలావా మహారాజా ఔదార్యము

[illegible]

పోలీసులతగ్గింపు

[illegible]

జపానునావ దురవస్థ

[illegible]

జపానువారి అభివృద్ధి

[illegible]

జర్మని జోక్యరహితసమితి

[illegible]

౪౦ వేల జపానువారు ఆక్రమింపబడుట

[illegible]

౩౦౦ స్త్రీలు, పిల్లలు మునుగుట

జపాను జలాంతర్గామి శీఘ్రత్వము

[illegible]

నైజాంగారి విరాళము

[illegible]

పటేలు, నారిమెన్‌తగాదా పరిష్కారము

పదవులులేకుండగనే దేశసేవచేయ నారిమెన్ ఉద్దేశించుట

గాంధీ, బహదుర్జీల పరిష్కారము

వార్ధా, అక్టోబరు ౧౭—

బొంబాయి శాసనసభ కాంగ్రెసు పక్షమునకు నారీమనుగారిని నాయకులుగా ఎన్నుకొనక ఖేరుగారిని ఎన్నుకొనుటలో వల్లభాయిగారు తనకు ప్రతికూలముగా పనిచేసినారని నారీమనుగారు తీవ్రముగా ప్రకటించిరి. ఇది అసత్యమని వల్లభాయిగారు ప్రకటించిరి. చాలాకాలమునుండి యీవివాదము జరుగుచున్నది. దీనిని విచారించుటకు గాంధిమహాత్ముడును, డి ఎన్ బహాదూర్జీ మధ్యవర్తులుగా నుండి వివాద పరిష్కారమును గావించిరి. దీనినిగూర్చి మహాత్ముడిట్లు ప్రకటించెను.

[illegible]

వజీఫా

[illegible]

రాకపోకలు

[illegible]

రైల్వేమోటారు సంపూర్ణము

[illegible]

కాంగ్రెసుభవన నిర్మాణము

[illegible]

కడపటి వార్తలు

రెండులక్షల డేమరేజి

బొంబాయి, ౧౮ అక్టోబరు

[illegible]

శ్రీరాజా వేంకటకృష్ణారావు బహద్దరువారి జీవితము

కర్త: వాజపేయ యాజుల
రామసుబ్బారాయుడు బి.ఏ. గారు
ప్రకాశకులు: స్నేహలతా కవితాసమితి
జటప్రోలు సంస్థానము

ఇది శ్రీ వేంకటగిరి ప్రభువులాగారి సమీప బంధువులును, శ్రీ జటప్రోలు రాణీగారి అల్లుడును, తిరుపాము జమీందారుడును, కీర్తికాముడును అయిన శ్రీరాజా వేంకటకృష్ణారావు బహద్దరువారి జీవితచరిత్రము.

శ్రీరాజా వెంకటకృష్ణారావు బహద్దరుగారిని చూచు భాగ్యము నాకెన్నడును గలిగియుండలేదు. ఇంచుమించు నాలుగు సంవత్సరాల క్రిందట నేను వ్యవహారముపై కొల్లాపురము వెళ్లియుండినప్పుడు ప్రాతఃకాలమున కొల్లాపురమునుండి విమానముపైకిలేచి వెళ్లెటిమాత్రము చూచితిని విచారించగా శ్రీవారు సాయంకాలము విమానములోవచ్చి మరల ప్రొద్దుకనే వెంగుళూరునకు స్వయముగా విమానమునడుపుచు వెళ్లుచున్నారని తెలిసెను. అప్పుడుకొందరి మిత్రులలో వారినిగురించి కొంత ముచ్చటించుచు సత్కాలక్షేపము చేయగలిగితిని.

* నాకు రాజులనిన, జమీందారులనిన, వారితో మాట్లాడుటకు కొంతజంకుగానే యుండును. కారణములు ప్రకటించుటకన్న ఊహించుటయేమేలు. కాని శ్రీవారివిషయమై నాతో ముచ్చటించిన వారందరును ఏకగీవముగా వారి ప్రశంసనీయమైన సుగుణసంపత్తి, వారియౌదార్యము, వారి ప్రజాభిమానము, ప్రజానురంజకము, మున్నగువిషయములు తెలిపినతర్వాత వారిపైనాకు గాఢమగు ప్రీతి ఉత్పత్తియయ్యెను. ముఖ్యముగావారి "ఉత్సాహ సాహసౌదార్య ధైర్యగుణములు" నన్ను మరింత యాకర్షించెను.

వారు నిర్భీకులనియు, మంచి శరీరదార్ఢ్య పటుత్వముకలవారనియు, వినినతర్వాత నిర్వీర్యులై యున్నట్టి భారతీయులలో వారిని గౌరవించని వారుండరని తలతును.

శ్రీరాజా వేంకటకృష్ణారావు, బహద్దరు గారు, కూలి వాలిచేసి ఒకరి పీడసాధలను, కాయకష్టముచేసి వేటాడి జీవయాత్రను సాగించు కర్షకులను, ఎల్లప్పుడును చేరదీసి వారియిబ్బందులను విచారించి తొలగించి యెవరైనను వారిని కష్టపెట్టినట్లు వినిన తీవ్రముగా విరమించి. యాదీనులకు ఆశ్రయులై యుండిరను సంగతి వినినతర్వాత వీరియందు నాకు వారి యకాలమృతికి కంట తడిపెట్టుకొనక తీరదు.

ఇట్టి మహనీయుని జీవితచారిత్రయు యువకులకాదర్శముగా నుండదగినది. కావుననే మా మిత్రులగు శ్రీ రామసుబ్బారాయుడుగారి నైజమగు సహృదయము దుఃఖావేశముచే సంచలించినది. తమకాకవినముగా శిష్యులను ఇంకొకవిధముగా మిత్రులును మనోశవినముగా ప్రభువులును అయి యున్న శ్రీవారి యాత్మనుశ్రుత్యను అర్పించుకొని నాడు శ్రీవారి జీవితమును చాలరమ్యంగా సహృదయతతో వ్రాసినారు.

ఈ జీవితచరిత్రయందలి యొక్క ముఖ్యాంశము గ్రంథప్రాశస్త్యము సత్యంతముగా వృద్ధిపరచినది. ఆకి యువకాకాముడైన శ్రీ రాజా వేంకటకృష్ణారావు బహద్దరుగారి సతీతిలకము నవదవి కవయిత్రియు సార్థకనామధేయమునగు శ్రీ శ్రీ సరస్వతీదేవిగారి "సతీవిలాపము" శ్రీదేవిగారే ఈపద్యములురచించియుందురా యని సందేహము కొందరకు కలుగవచ్చును.

నాకుమాత్ర మేసందేహమును లేదు. శ్రీదేవిగారి గురువులగు రామసుబ్బారాయుడుగారు వ్రాసిదోషములనంతటిని సవరించియుందురు. ఐతే, కాని భావములన్నియు శ్రీదేవిగారివే యనుట నిస్సంశయము. స్వయముగా అనుభవించినవారి భావములు శ్రోతలకు హృదయంగమముగా తగులును. ప్రబంధకవులు కూలి యేమన్న యెమ్మి నందునసే కథానాయికలచే అటునిటుగా, ముద్దుముద్దుగా, కోయిలకోల్పిన ధంగిగా విలపింపచేసినను కారణముగా అటులకాక్య సైతముగా తుద కు భావురతికాదా ఏడ్పించినను శ్రోతలకు ఏడ్పువచ్చుటయమాయగా అనుభవము కలిగినది.

కాని ఎవ్వరు స్వయముగా పరిపించి కష్టముననుభవించి దుఃఖోపశాంతికై కవితలు వ్రాయుదురో అట్టివారి భావములు శ్రోతల హృదయ విదారకములైయుండును. ఈకవితయు నిస్సందేహముగా అట్టిదే.

భారతభూమిలోనేకవయిత్రీమణులకు కొదవ నాడును నేడును యెన్నడును లేదు. పరిశోధకులట్టివారి సుదహరించి నిరూపించిచూపినారు. నేనును పరికొంతరిని పేరులను సూచింతును. తంజావూరి మధురవాణియను స్త్రీ సంస్కృతమందు కొన్ని కావ్యముల వ్రాసెను. గంగాదేవియను రాణి మధురా విజయమను రసవత్తరమగు సంస్కృత చారిత్రక కావ్యమును రచించెను. రఘునాథభూపాలుని రాణియగు రామభద్రాంబయనునామె రఘునాథాభ్యుదయము అను మరొక చారిత్రక కావ్యమును రచించెను. ఇంకొక తంజావూరు రాణియగు రంగాజమ్మ ఆరుదామె మన్నారుదాస విలాస నాటకాదులను తెనుగునరచించెను. మైనారంపయను తెనుగు నాకే

వీరేగాక ఇంకను పలువురు సంస్కృత వాఙ్మయములో ప్రసిద్ధిగాంచి స్తుతింపబడినారు. ఆరుదు సుంతీదేవి, ఇందులేఖ, మారిక, ప్రభుదేవి, గౌరి ముఖ్యులు విజయనగర సామ్రాజ్య కాలములో అనేక స్త్రీలు కవితల్లిరి. తిరుమలాంబికయను స్త్రీ వరదాంబికా పరిణయము అను కావ్యమునందు అచ్యుత దేవరాయలు వరదాంబికను వివాహమాడిన విషయమును గురించి వ్రాసెను ఇట్టివారెందరో కలరు

శ్రీరాజా వేంకటకృష్ణారావుబహద్దరుగారి జీవితచరిత్రలో మొదటిభాగమందు కొందరికవుల ప్రేమాంజలులు కలవు మరియు తెలుగు తెలిసికొనజాలనివారికై (కొంతలు) గ్రంథాంతమందు కొన్నిపుటలు ఇంగ్లీషులో వ్రాయబడిన వ్యాసముతో నిండినవి.

ఈగ్రంథము కవ్యారసులకు ఆంధ్రులందరి చేతను పఠింపదగినది. ఏలన శ్రీరాజాగారు వీరులా వీరపూజ ఆంధ్రులకు పరిపాటి. షేక్స్పియరు మహాకవి చెప్పినట్లుగా

"Cowards die many times
before their deaths
The valiant never taste
of death but once"

పిరికిపందలకు ప్రతిదినమును చావే
శూరులకు మృత్యురుచి ఒక్కసారే.

శ్రీ కొల్లాపురము దర్బారువారికి సందర్భమున నొక సూచన చేయుట అనవసరమనుకొనదని తలతును. శ్రీరాజా వేంకటకృష్ణారావు బహద్దరుగారి స్మరణార్థమై పెద్దపెద్ద గ్రామములలో వ్యాయామపు మైదానము (Recreation play grounds) ప్రత్యేకించి గ్రామజనుల వ్యాయామాభివృద్ధికై పరికరములు స్థాపించి శ్రీవారు చనిపోయిన దివసమున ప్రధాన నగరమందును మరికొన్ని ముఖ్య కేంద్రములందును వ్యాయామపు పోటీలు పెట్టించి ఉత్తములకు బహుమతుల నొసంగుటకై వీలుపట్టుచేసి ఒక(ఫండును) నిధిని ప్రత్యేకించిన శ్రీవారి స్మారకము చిరస్థాయియై యుండగలదనియు భావి సంతతివారును శ్రీవారి యశోగానము చేయుచుందురనియు అభిప్రాయపడుచున్నాను

—సురవరము ప్రతాపరెడ్డి

సంస్థానప్రజలు: కాంగ్రెసు

సంస్థానప్రజలు సంస్థానమునందు ప్రజాప్రతినిధులనెన్నుకొని ఫెడరల్ శాసనసభ కంపు కర్తవ్యము జరయుటకు ప్రయత్నించవలయును.

సంస్థానప్రజల ఆందోళనమునందు కాంగ్రెసు యేపద్ధతి అవలంబించవలయు ననునది ముఖ్యప్రశ్న గాకలదు. కాంగ్రెసు వలయునంత సహాయము చేయుటలేదని సంస్థానప్రజలు తరుచుగా వాపోవుచున్నారు. కాంగ్రెసువారితో ఐక్యముకలిగించుకొనకుండుట యుత్తమముగాదు. సంస్థానప్రజల విషయములలో ఐక్యము కలిగించుకొను కాంగ్రెసువారలి స్వల్పసంఖ్యాకుల నుట నిశ్చయము. వీరివిషయమై కాంగ్రెసు అంతగా కృషిసలుపజాలదనునది వేరువిషయము. సామభూతిప్రకటనముతో మాత్రము సహాయము కలుగనీలేదు. ఆందోళన మాదిరుండి యంతమువరకు సంస్థానప్రజలే నిర్వహించుకొనవలసియుండును. కాధియవారు సంస్థాన ప్రజల మహాసభాధ్యక్షునికి కాంగ్రెసు మహాసభాధ్యక్షుడీవిషయమును వివరముగా విశదపరచెను. కాంగ్రెసు పాలసీ యేదేని గావింపు. ప్రజాసత్తసత్వస్థాపనకు యేర్పడిన సంస్థానప్రజలయుద్యమము దానివలన నాటబడజాలదు. ప్రస్తుతమువాత్రము ఉద్యమలదర్శము ఫెడరల్ శాసనసభయందు సంస్థాన ప్రజా ప్రతినిధులుండుటకు, వీరు ప్రజలవలన ఎన్నుకోబడుటకు, బ్రిటిషుయిండియాయందుగలయెన్నికవంటివైన సంస్థానములందు యేర్పడుటకు నిశ్చయింపబడియుండవలయును ఈయుద్యమమున ప్రజల

జిన్నాకు నల్ల జండాలు

౧౭వ అక్టోబరునాడు జిన్నాగారికి అమినాబాదులో గొప్ప సన్మానముచేసి ఊరేగింపుచేయబడుచుండగా అజాద్ముస్లింలీగు పక్షమువారికొందరు నల్లజెండాలతో ఎదురుగాపోయిరి. దానిపై జిన్నాగారికి సన్మానముచేసిన ముస్లింలీగు వాలంటీర్లకు కోపము వచ్చెను. నల్లజెండాలతో వచ్చినవారలకు కొందరికి లాగిదెబ్బలుతగిలెను. ఈవంపుర్ని ఇంకను ఎంతపెద్దదగునో ఎవరునూ భయముచే దుకాణాదారులు అదివరకే దుకాణములను మూతవేసిపోయిరి, కాని ఇంతకంటె అల్లరి జరగలేదు,

ప్రజాసత్తత్వములకు, సంస్థానాధీశుల స్వామ్యసౌకర్యములకుసంఘర్షణమేర్పడిన కాంగ్రెసు తప్పని సరిగా జోక్యము కలిగించుకొనిలేదను. అక్లిష్టపరిస్థితులలో యాతటస్థభావము—జోక్యము కలిగించుకొనకుండుట— నిష్పలమైతినను కాంగ్రెసు అప్పుడే పక్షమువలంబించునది సందేహాస్పదముగా నుండజాలదు.అక్లిష్టసమయమునందు కాంగ్రెసు కార్యప్రణాళిక సంస్థానప్రజలకు పూర్తిగా అక్కరయుపడనంగును. దీనివలన వారు ప్రారంభించినయుద్యమమునకు చక్కని చేయూత, ప్రోత్సాహము లభించుట నిశ్చయము.

—ఇండిపెండెంట్ ఇండియా

వినతిపత్రముల వ్యయము

బొంబాయిరాష్ట్ర ప్రధానమంత్రియగు బాలగంగాధరఖేర్ గారు మంత్రులు వినతిపత్రములకు పురపాలక సంఘములనుండియు, స్థానికసంస్థలనుండిగ్రహించవలెనని వాటికై చేయబడు ఖర్చు రు ౧౫ లకు మించదని ప్రకటించుచున్నారు. నాసికలో క్రొత్తపురపాలక సంఘభవనమునకు ప్రారంభోత్సవము జరుపుటకై రూ ౧౦౦౦ లు మంజూరు చేయబడ ఈప్రారంభోత్సవము జరుపుట కాహ్వానించబడిన ఖేరుగారికిది తెలిసి రూ ౧౫ లకంటె ఎక్కువఖర్చుజరుగుగో తామరాజాలనని తెలిపిరి. ఖర్చుతగ్గించుటకు నాసికపురపాలక సంఘమువారు అంగీకరించుటచే ౧౪ వ తేదినాడు ఖేరుగారు ఆభవనమునకు ప్రారంభోత్సవము జరిపిరి.

మారటోరియం
(ఋణవిరామ చట్టము)

ఈదేశమున రైతులు ఋణగ్రస్తులై యున్నారనుట ఎవ్వరును కాదనజాలరు. ఇతరదేశముల లోవలె ప్రజల ఋణమింతయని మనదేశమునందు లెక్కపెట్టుట దుస్సాధ్యము. ఏలన మనవారు తమఋణమును పైకిచెప్పుటకు లజ్జింతురు. ఒకవిధముగ బ్యాంకులలోగాని, సొసయిటీలోగాని మాత్రమే మనవారు అప్పుచేయుచుండలేదు. సాహుకారులవద్ద ఋణము, యజమానియొద్ద ఋణము, పొలముఖావందువద్ద ఋణము, అంగడిలోనప్పు, కాబూలీవానివద్ద అప్పు, కోఆపరేటివ్ సొసైటీలోనప్పు, తకావీకి బాకీ, ఫండులో, చీటీలో బాకీ, చేయిబదులు, సొమ్ముపడుక, భూమితనఖా, ఇంటికిఅయకను, ప్రామిసరీనోటు, పండబోవుపైరు ఖాతా, ఇన్ని విధముల అప్పుతీసుకొనుచున్నది. రిజిస్ట్రారు ఆఫీసులలో లెక్కకువచ్చిన ఋణము దేశమునందున్న ఋణములో నూరింట ఒకపాలు లేదు.

ఇంతమందికిని అప్పు పుట్టుచుండుటగూడ ఆశ్చర్యమే కాని ఋణముచేయుట సంసారికెంత నష్టమో అప్పులిచ్చి వడ్డీవ్యాపారము చేయుటగూడ దేశమున కంతనష్టము. ఏలన ఈధనవంతులు తమబుద్ధిని నిర్మాణకార్యములలో ప్రవేశపెట్టక తాము సోమరులై కూర్చుండి సోదరుల రక్తమును వడ్డీమూలమున పీల్చుచుందురు. ఉభయులవలనను దేశమున కనర్థమే.

సాహుకారు ఇలుకట్టించడు. భూమిని కొనడు, తనపిల్లలకు విద్యనేర్పించడు. క్రొత్త వ్యాపారమునకు దిగడు, ఏకంపెనీలోను షేర్లు కొనడు, ఏవిధమగు ఉత్పత్తి కార్యమునకును పోషింపడు. వీనియన్నింటిలోను వడ్డీగిట్టదని వానియభిప్రాయము. వ్యాపారములలో లాభమురావచ్చును, నష్టమేర్పడనూ వచ్చును. కంపెనీ షేర్లలో నూటికి ఏదైను రూపాయలలో లాభమువచ్చుట కష్టము. కాని వడ్డీవ్యాపారములో నూటికి ౧౨,౧౫,౨౪,౩౬ రూపాయలగూడ ఆదాయము గిట్టుచున్నది. ఇందులో కష్టములేదు. కడుపుకాటి కొలుకదలుప నక్కరలేదు. తరుగుతేదు అతివృష్టి,అనావృష్టి దోషము దీనికితగులదు. ఊరక దినములు జరిగిపోవాలును, వడ్డీ ఎక్కిపోవుచునే యుండును. భూమి, ఇండ్ల అయికము కొంత ప్రయాసహేతువుకాని ఒంగారు కుదువతో వడ్డీవ్యాపారము సర్వసుఖము.

మన పరిశ్రమలన్నియు విదేశీయులపాలైనవి. కొయితము, కలము, మసి, దీపము దాని గాజుచిమ్నీ, దానిలోని వత్తి నూనె అన్నియు మనకు విదేశములనుండి రావలసినవే. స్త్రీలచేతులలోని గాజులు, జడకు కట్టినరిబ్బను, పసిపిల్ల చేతిలోనిబొమ్మ, పెద్దవారాదుబంతి, స్త్రీల ముక్కులోనిరాయి పురుషుల కంటిఅద్దము అన్నియు విదేశములనుండి రావలసినవే. ఇట్టివల పండ్లూఫలములు, ఉప్పు ఊరగాయలు, తోరణముఆకుకట్టు కాయిదపుకమలాలు, దేవునికిచేయు పూలదండలు అన్నియు ఖండాంతరములనుండి దిగుమతి అగుచున్నవి. వీనినన్నింటిని మనము ఈదేశమున చేసికొనవచ్చును. కాని ఈపరిశ్రమలకు ప్రభుత్వము తోడ్పడదు. ప్రజలు దరిద్రులు. సాహుకారులు వడ్డీవ్యాపారము మరిగిరి. ఇంతకంటె దౌర్భాగ్యము వేరేమి కావలెను.

ఒకవంక రైతులు దరిద్రులై తమపొలము లకు ఎరువు విత్తనము వేయజాలక తరముల నాటి ఋణములు తీర్చజాలక సాహుకారులకు బానిసలైరి. రెండవవంక ధనవంతులు ఎట్టి ఉత్పత్తికార్యమునకును పూనుకొనక వడ్డీవ్యాపారమునందు నిమగ్నులై తోడిసోదరుల రక్తము త్రాగు జలగలైరి. వీరిమధ్యను, దేశపరిశ్రమలకుగంటె, సర్వస్వము సముద్రాయమునకును విదేశములమీద మనమాధారపడి యుంటిమి. ఈదుస్థితి కొలకెటు ఎప్పుడు?

దీనికి ఒక్కటే ఉపాయము ఈవడ్డీవ్యాపారమునుగంటె పోవలెను. ఊరక కాలుచాచి కూర్చొని ఇతరుల పరిశ్రమవలన తాను పొట్ట పోసుకొను వృత్తి అడుగంటవలెను. రైతులు ఋణపాశమునుండి విడిపోవలెను. అప్పుడుగాని ధనవంతులు పరిశ్రమలపైపు తిమదృష్టి నిల్పరు అప్పుడుకాని ఉత్పత్తి కార్యక్రమము వృద్ధిపొందదు.

కావుననే కాంగ్రెసు ప్రభుత్వము రైతు ఋణవిమోచనము కొఱకు పర్యాలోచించుచున్నది అనగా ఋణములు ఎగురవేయింపవలెనని దాని యుద్దేశ్యముగాదు. రైతుచేత ఋణములు తీర్పింపవలెననియే దాని యుద్దేశ్యము. కాని వడ్డీకివడ్డీపెంచి మూడుమూర్లు మూడువేలుచేసి అసలుకు రెండంతలు తీర్చినను గూడ ఇంకను పదియంతలు పెరిగి కూర్చున్న అప్పులకతిఏమి? అవి తీర్చుటెన్నడు? తీరుట యెట్లు? గవర్నమెంటు అట్టివానిని విచారణచేయించి సహజమగు వడ్డీరేటున లెక్కించి మొదటనుండి యిచ్చిన మొత్తములను తీసివేసి నిలువతేల్చును. అలెక్కన చాలవరకు తీరిపోయి యుండునని చెప్పుట అతిశయోక్తి కాజాలదు. మిగిలినబాకీలు తీర్చుటకు ప్రభుత్వము తగినయేర్పాట్లు చేయగలదు.

కాని ఈమధ్యన సాహుకారులు ఒత్తిడిపెట్టి బాకీదారులను పీడించి సాధ్యమైనంతవరకు సొమ్ము లాగుకొన ప్రయత్నింపవచ్చును. కావుననే ప్రధానమంత్రి ఈవారమున శాసనసభలో ఋణవిరామచట్టమును ప్రవేశపెట్టదలచెను. ఒక సంవత్సరము బాకీలు తీర్చవలసిన నిర్బంధము లేకుండుటే ఈచట్టముయొక్క ఉద్దేశ్యము. ఇంతలో రయితులకు ఊపిరి తిప్పుకొన నవకాశము కల్గుననుట యొకటి. ప్రభుత్వముగూడ ఋణపరిష్కారమునకు తగిన చట్టము చేయవచ్చుననుట రెండు. ఈయుద్దేశములతో నిది తలపెట్టబడెను. ఆదియును నాలుగునూర్లకులోపల సర్కారుశిస్తులు చెల్లించువారికేఅన్వయించును అందువలన తనఖావ్యవహారములలో, మరిప్పటివరకు వ్యవసాయమునే నాధారపడిన రయితులకే దీని అన్వయము జాయింటుస్టాకుకంపెనీలయు కోఆపరేటివు సొసయిటీలయు, గవర్నమెంటు తకావులును దీనిక్రిందరావు. ఈ విరామచట్టమును శాసనసభలో నందరును ఎభినందించిరి. ప్రతికక్షివారు, జమీందారులుగూడ దీనికిసమ్మతించిరి.

కాని దేశములో పలుతావులనుండి ముఖ్యముగా వకీలు పరిషత్తులు, ఇతర సాహుకార్ల సంఘములు ఈచట్టమును ప్రతిఘటించుచు పంపించినవి. ఈవిషయమై రాజగోపాలాచార్యులకెంత పట్టుదల యున్ననుగూడ ప్రజాభిప్రాయము ఈచట్టముపట్ల నెట్లున్నదియో పూర్తముగా తెలిసికొనియే తర్వాత నీవిరామచట్టమును పెట్టుదమని ఆయన నిశ్చయించెను. కావున అభిప్రాయములనుండుకు వాయిదావేయబడినది. వచ్చేటు రవ తేదీ నిది శాసనసభలో చర్చకురావచ్చును. కాని ఇట్టిశాసనమొకటి రానున్నదని ప్రపంచమునకు తెలిసిపోయినది అనుకొన్నతర్వాత ఎడము లేకుండ నిట్టిది అమలునకు వచ్చినతప్ప అందువలన కొంతప్రమాదమేర్పడకతప్పదు. ఈఅవకాశములో సాహుకారులు రైతులను తీవ్రముగాపీడించి తమబాకీలు రాబట్టుకొన జూడవచ్చును. ఈమధ్యనైనను కోర్టులలో ఎగ్జిక్యూషనులు జరుపకుండ ఉత్తర్వులు చేసియుండిన బాగుగనుండెడిది.

—సాధన

ముస్లింలీగు
సుస్థిరతకై కృషి

సికందరు, జిన్నాల ఆందోళన

నవీనుమహాసర్ ప్రభృతులపై చర్యజరుగుట

లఖ్నో అక్టోబరు ౧౯

రాష్ట్రీయ స్వాతంత్ర్య ప్రారంభములో ఆరు రాష్ట్రములందు కాంగ్రెసుమంత్రివర్గములు ఏర్పడెను. తర్వాత ఇటీవలనే సరిహద్దు రాష్ట్రమందు అబ్దుల్ ఖయూం మంత్రివర్గ పతనముతో కాంగ్రెసు మంత్రివర్గ మేర్పడగనే బెంగాలు, అస్సాము మున్నగు ఇతర రాష్ట్రములలోకూడ కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడునను అశలు రెక్కలుకట్టుకొని ఎగురసాగినవి దానితో ముస్లింలీగు పెద్దలకు ఆందోళనకలుగసాగినది. ఇపుడు బెంగాలులోను పంజాబులోను ముసల్మానులు మంత్రివర్గమందు ప్రాముఖ్యము గలిగియున్నారు. తమస్థలకి ప్రమాదము సంభవించునేమోయని వారలకు భయముకలిగినది. అందుపైవారలు ముస్లింలీగులోచేరి తమ బలమును వృద్ధిజేసికొన జూచుచున్నారు ఈ విషయమై పంజాబు ప్రధానమంత్రి సర్ సికందర్ హయత్ ఖాన్ గారు ౧౪ అక్టోబరు నాడు లఖ్నోకుపోయి జిన్నాగారితో మాట్లాడిరి, అక్కడనే అఖిలభారత ముస్లింలీగు కౌన్సిల్ సమావేశము నడపోయి కార్యక్రమమందు పాల్గొనిరి సర్ సికిందర్ గారికి పంజాబుకుపోయి తమ యూనియనిస్టు పక్షములో ముసల్మానుల నందరిని ముస్లింలీగు ప్రమాణపత్రముపై సంతకము చేయగోరదరు ముసల్మానసభ్యులు మాత్రము ముస్లింలీగులో చేరను తక్కిన వర్గములవారు అట్లు చేరవలసిన అవసరము లేదు, ఇపుడున్న యూనియనిస్టు పక్షమట్లే యుండును. ముస్లింలీగు పక్షమేర్పడినతర్వాత నారు మరల ఎన్నికలలోగాని ఎన్నికల తర్వాతగాని ముస్లింలీగు సూత్ర సిద్ధాంతములకు భంగము లేకుండ ఇతరపక్షములతో సహకారము చేయవచ్చును. బెంగాలు మంత్రివర్గములోని ముసల్మానులుకూడ ఇట్లే చేయదలచియున్నారు.

అక్టోబరు ౧౮వ తేదినాడే లఖ్నోలోనే అఖిలభారత ముస్లింలీగుయొక్క సెంట్రల్ పార్లమెంటరీబోర్డు సమావేశము జిన్నాగారి అధ్యక్షతనజరిగెను అఖిలభారత ముస్లింలీగు పార్లమెంటరీ బోర్డులో మధ్యరాష్ట్రపక్షమున ప్రతినిధియగు యం. ఐ. షరీఫుగారు కాంగ్రెసులోచేరి కాంగ్రెసుపక్షమున ప్రచారము చేసియుండుట ముస్లింలీగు నిబంధనలకు వ్యతిరేకమని నిర్ణయించబడి, వాంపేరు ముస్లింలీగు సభ్యులపేర్లనుండి తొలగించబడెను. మరియువారు తమపదవికి రాజీనామాయొసగి కాంగ్రెసు టిక్కెట్టుపై మరల ఆస్థానమునకు పోటీచేయవలెనని ఇంకొకతీర్మానముచే నిర్ణయించబడెను. ఇట్టికారణమునకే సాలెంపూరు రాజా, మౌలానా హుసేనుగారలపేర్లు కేంద్ర పార్లమెంటరీబోర్డు సభ్యులపేర్లనుండి తొలగించబడెను ౨ క్రొత్తపేర్లు చేర్చబడెను.

జీ. రఘునాథ్ మల్ బ్యాంకర్

బ్రాంచీలు.—హెడ్ ఆఫీసు చాదర్ ఘాటు టెలిఫోన్ నెం. ౨౪
పత్తర్ ఘట్టి " " ౨౦౫
సికింద్రాబాదు " " ౫౧౧

ఏజంట్లు. మెసర్స్—థామస్ కుక్ అండ్ సన్సు ఇన్కార్పొరేటెడ్.
అమెరికన్ యక్స్ప్రెస్ కంపెనీలకు కరస్పాండెట్సు, ఏజంట్లు.

ఏజన్సీలు:—లండన్, న్యూయార్కు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, ఆగ్రా, లక్నో అలీఘడ్, అల్హాబాదు, కాన్పూరు, కరాచి, సూరత్, పూనా, అహమదాబాదు బనారస్, బెంగ్లూరు మొదలగునవి.

ఓడబారి:—ప్రపంచమున ప్రతిచోట సముద్రసంచారమునకై "స్థలము బుక్" చేయబడును. ఇందుకు టికెటు మొదలగునవి కూడ యిక్కడినుంచి సప్లై చేయబడును.

తాతావిమాన సర్వీస్:—యూరప్, హిందూస్థానం సంచారార్థము టికెటు పార్సల్ మొదలగువాటికికూడ వ్యవస్థ చేయబడును.

ప్రామిసరినోట్లు:—బ్రిటిషు గవర్నమెంటు, మైసూరు గవర్నమెంటు, నిజాం గవర్నమెంటు యొక్క ప్రామిసరినోట్ల క్రియవిక్రియము చేయబడును.

పాలిసీహోల్డరుయొక్క మారకం, మరియు అన్ని విధములగు బ్యాంకులయొక్క పనిపాటలయందు లాభకరమైన సలహా యివ్వబడును.

బంగారునగలు తక్కువవడ్డీకి గిర్వీయుంచబడును. వివరములు బాబులవార్ని గాని స్వయముగవచ్చిగాని తెలిసికొనవచ్చును

దిడక్కన్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు, బెజవాడ.

అధ్యక్షులు: శ్రీరాజా యన్. వి. రంగారావు బహద్దర్.

మేనేజింగు డైరెక్టరు. శీలం శెట్టి గోవర్ధనరావు, బి. ఏ.,

ముఖ్య విషయములు.
1. శాశ్వత అంగవైకల్యమునకు సదుపాయములు.
2. ఆకస్మిక మరణములలో ద్విగుణీకృత ధనము.
3. పరిచర్య, శస్త్రచికిత్సా సౌకర్యములు.
4. స్త్రీలకు ప్రీమియము అదనముగాలేకయే బీమా.
5. రూ. 250, రూ. 600, రూ. 750 లకు కూడా పాలసీలు.
6. పట్టాలు రద్దుకాకుండనుండుపద్ధతులు.
7. ముష్తరికాభీమా సౌకర్యములు.

ప్రతి పట్టణములోను లాభకరమైన పద్ధతులమీద ఏజంట్లు కావలయును.

హైదరాబాదు ఆఫీసు. నండూరి వేంకట కృష్ణమాచార్యులు, బి.ఏ.,
ఆర్గనైజరు, నెం. 1488, స్టేషను రోడ్డు, హైద్రాబాదు - దక్కన్.

ప్రసిద్ధిజెందిన సిగరెట్లు
1 గోలకొండ 2. దక్కన్ ఫ్లాగ్ 3. చార్ ఖందిల్

హైద్రాబాదుదక్కన్ సిగరేటు ఫ్యాక్టరి (హైదా)బాదు-దక్కన్

మీబిడ్డ తల్లులకు
ఆయుర్వేదభూషణ పండిత నోరి రామశాస్త్రులవారి

శ్రీ ...
(రిజిష్టర్డు)
క్షీరవర్ధని
ఇచ్చి

మీబిడ్డలను తల్లిపాలతోనే పోషింపుడు. తల్లిపాలవలన పెరిగినపిల్లలకు లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులురానేరవు, పిల్లలపాలిటి కామధేనువు. తల్లులపాలిటి వరప్రసాదిని. తండ్రికివ్యయముతగ్గించును.

ఆయుర్వేదనిలయం బెజవాడ.

స్టాకిస్టులు:- మెసర్సు కింగ్ అండుకో, కెమిస్టు, అఫ్జల్ గంజ్ హైద్రాబాదు-దక్కన్.
25A. ఒస్మానియా పేట, సికింద్రాబాదు.

బిల్డింగుప్లాట్లు

400 గ. మొదలుకొని 1000 గ. వరకు చౌకధరలకు

హుస్సేనుసాగరు చెరువు కట్టదగ్గర హైదర్ గూడ మొదలగు స్థలములలో గలవు

కావలసినవారు త్వరపడుడు.

రాజు అండ్ కంపెని
మోజంజాహీ మార్కెటు దాపున,
మొకరంజాహిరోడ్డు
హైదరాబాదు - దక్కన్.

వెల స్వల్పము!   ఫలమధికము!!

ఇట్టిగ్రంథ మింతవరకు వెలువడియుండలేదు.

నైజాం ఆంధ్రమహాజనుల నిమిత్తమై వెల తగ్గింపు

శ్రీమద్భగవద్గీత

ఇందు శ్రీ శంకరభాష్యమును శ్రీ కల్యాణానంద భారతీస్వాములవారి విపులమగు టీకా తాత్పర్య విశేషార్థములును గలవు.

634 పేజీలు   క్యాలికో బైండు
చక్కని గ్లేజుకాగితము   రాయల్ సైజు

పాలీ రు 6—0—0 గ్రంథము ఇప్పుడు పాలీ రు 3—8—0 లకే దొరుకును.

వేంకట్రామ అండు కో., హెడ్డాఫీసు. ఏలూరు.
బ్రాంచి.- నం. 3933 మార్కెట్టువీధి, సికింద్రాబాదు (దక్కన్)

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

GOLKONDA PATRIKA is The best medium for all traders and dealers — Advertise at once

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA PATRIKA is The only popular voice of 7,000,000 Andhras of THE NIZAM'S DOMINIONS

Volume 12 | HYDERABAD-DECCAN | Thursday 21th October 1937 | Number 46

చీనా జపాను యుద్ధకారణాలు

సామ్రాజ్య విస్తరణకై జపాను కృషి

ఉత్తర చైనా లోహపు గనుల ఆక్రమించుకోవాలెనని జపాను ఆశయం

ఇతర దేశాలందరిలోనే జపానులో కూడా పెట్టుబడిదారుల వృద్ధిపొందుచున్నది. ఈ పద్ధతికి తాము తయారుచేసిన వస్తువులను కొనడానికి, ముడిపదార్థములను సంపాదించుకోని తమ పెట్టుబడితో లాభంతీయడానికి వలసరాజ్యాలు అవసరమైయున్నాయి. [illegible]

పంటలూ జపానువస్తువులు [illegible] ఆచరణలోనే వుండేది.

[illegible]

ఉత్తరచీనాలో యుద్ధం

[illegible]

మద్యపాననిషేధము

[illegible]

రాజకీయ ఖైదీలసభ

[illegible]

భారతదేశములో పోరసత్వములే సున్న

జవహర్లాలు సామ్రాజ్యతత్వ నిరసనము

భారతశాసనము ప్రాచీన పద్ధతిని అంతమొందించవలెను

[illegible]

ఆరవ ఆంధ్రమహాసభ

రాష్ట్రాంధ్రుల సర్వతోముఖాభివృద్ధి కవసరములగు తీర్మానములు గావించబడును

స్థాయిసంఘ కార్యదర్శుల ప్రకటన

[illegible]

నిజాం సాగరు ఎక్స్కర్షన్

[illegible]

నిజాంసాగరు

[illegible]

అలీసాగరు

[illegible]

నిజామాబాదు

[illegible]

Printed and Publish G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy